http://www.agnidharanews.com

# అగ్నిధార

శనివారం 9 మే 2026

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారు



- దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంటే..
- తెలంగాణలో నెత్తిపై రుద్దుకున్నారు.. కేటీఆర్ సెటైర్లు
- రేవంత్‌కు కంటిలో నలుసులా తయారయ్యామని అరెస్టు చేస్తారా?
- బీఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ఆగమైతుంది

హైదరాబాద్

దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ దరిద్రాన్ని నెత్తిపై రుద్దుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో నోటిఫికేషన్లు లేవని తెలిపారు. మేమేం తప్పు చేశామని అరెస్టు చేస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌కు కంటిలో నలుసులా తయారయ్యామని అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలేవి? రైతు డిక్లరేషన్ సంగతి ఏమైందని - మిగతా3లో



## గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే

- టీఎంసీ హింసా రాజకీయాలకు బంగాల్ ప్రజలు చరమగీతం పాడారు
- బీజేపీ విజయాన్ని శ్యామాప్రసాద్ ముఖర్జీకి అంకితం ఇస్తున్నాం
- బంగాల్‌లో అనేక మంది బీజేపీ కార్యకర్తల ప్రాణాలు కోల్పోయారు
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## అన్ని విధాలా కొడంగల్ అభివృద్ధి

శ్రీవారి ఆలయం.. పేదల తిరుపతిగా అభివృద్ధి..



- దేశంలోని గొప్ప పరిశ్రమలన్నీ కొడంగల్‌కు తీసుకొస్తున్నాం
- కొడంగల్‌లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కొడంగల్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భూమిపూజ
- కొడంగల్‌లో రాజకీయాలు పక్కనపెట్టి పని చేద్దామని పిలుపు

హైదరాబాద్

దేశంలోనే గొప్ప ఆగమ శాస్త్ర సలహాదారులు సుందరవరదాచార్యులని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. సుందరవరదాచార్యులు పేరును కొడంగల్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏదో ఒక ప్రాంగణానికి పెడతామని వెల్లడించారు. తన సొంత నియోజక వర్గంలో పర్యటించిన రేవంత్ రెడ్డి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కొడంగల్‌లో రూ.110 కోట్లతో పునర్నిర్మాణం చేయనున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆయన భూమి పూజ చేశారు. రాష్ట్రం గర్వించదగిన గొప్ప కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించామని రేవంత్ రెడ్డి తెలిపారు. - మిగతా3లో

## శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా సోమనాథ్ ప్రస్థానం

- 1000రోజుల ప్రత్యేక పూజలు
- సోమనాథ్ దుస్థితి గురించి సర్దార్ పటేల్ కలవరపడేవారు
- ఆయన చొరవ వల్లే ఆలయ పునర్నిర్మా-ణం
- సోమనాథ్‌ను ప్రారంభించి మే 11 నాటికి 75 ఏళ్లు
- అందుకే ఆలయ సందర్శనకు వెళ్తున్నా
- సంపాదకీయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ



## నిప్పుల కొలిమిలా తెలంగాణ

- నేటి నుంచి భానుడి విశ్వరూపం..
- బయటకు వస్తే మాడిపోవాల్సిందే!
- తెలంగాణలో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి
- ఇన్నాళ్లు ఒక మోస్తరుగా ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడగ విప్పాయి
- రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ఎండల తీవ్రత భారీగా పెరగనుంది
- ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటుతాయి



హైదరాబాద్

తెలంగాణలో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి. ఇన్నాళ్లు ఒక మోస్తరుగా ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడగ విప్పాయి. రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి అంటే శనివారం (మే 09) ఎండల తీవ్రత భారీగా పెరగనుందని, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు - మిగతా3లో



## బంగాల్ సీఎంగా సువేందు అధికారి

- కొలువుదీరనున్న బీజేపీ తొలి సర్కార్
- బంగాల్ ముఖ్యమంత్రిగా బీజేపీ నేత సువేందు అధికారి బాధ్యతలు చేపట్టనున్నారు
- ఆరేళ్ల క్రితం బీజేపీలో చేరిన సువేందు ఇప్పుడు బంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు

## తమిళనాట ఉత్కంఠకు తెర

- విజయ్‌కు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్
- సీఎంగా నేడు ప్రమాణస్వీకారం చేయనున్న టీవీకే చీఫ్ విజయ్
- నేడు ఉదయం 11 గం.కు ప్రమాణం చేయనున్న విజయ్





## మా దేశాన్ని కాపాడుకునేందుకు సైనిక చర్యకు సిద్ధం

- ఒకవైపు శాంతి ప్రక్రియ జరుగుతుండగా, ఇంకోవైపు అమెరికా సైనిక చర్య సరికాదు⌘
- "ద్వైపాక్షిక పరిష్కారం అందుబాటులో ఉన్నప్పటికీ అమెరికా మాత్రం ప్రతిసారీ నిర్లక్ష్యంగా సైనిక చర్యకు దిగుతోంది
- అమెరికాకు ఇరాన్ హెచ్చరిక

## ఆగస్టు నాటికి మూసీ పునరుజ్జీవ పనులు మొదలు

- తొలి దశలో రూ.7,055 కోట్లతో అభివృద్ధి
- మూసీ ప్రాజెక్టుపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం
- మూసీ డీపీఆర్ వివరాలను మంత్రులకు అందించిన అధికారులు
- తొలి దశలో చేపట్టే పనులకు ఏడీబీతో చర్చలు ముగిసినట్లు వెల్లడి
- మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలు నివృత్తి చేయాలని, ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి
- మూసీ పునరుజ్జీవనం వల్ల కలిగే ఉపయోగాలపై నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలి



హైదరాబాద్

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులను ఆగస్టు నాటికి ప్రారంభించాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేర పనులు చేపట్టాలని తెలిపింది. నిర్మాణాలపై ఎక్కువ ప్రభావం లేకుండా అలైన్‌మెంట్‌లు మార్చాలని సూచించింది. ప్రాజెక్టులో భాగంగా మూసీలో పలు చోట్ల టూరిజం స్పాట్లుగా ఆకర్షించేలా రబ్బర్ డ్యాంలను నిర్మించేలా ప్రణాళిక చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలు నివృత్తి చేయాలని, ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు కేబినెట్ సబ్ కమిటీ దిశానిర్దేశం చేసింది. ప్రజాభవన్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సభ్యులు - మిగతా3లో





## మైనార్టీ విద్యార్థుల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- మంచి ప్రతిభ కనబరిస్తే ప్రత్యేక ప్రోత్సాహకాలు!
- మైనార్టీలకు సీఎం రేవంత్ సర్కార్ అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది.
- మైనార్టీ విద్యార్థులకు అండగా నిలిచేందుకు ప్రత్యేక డిగ్రీ కాలేజీలు, ఏఐ ట్రైనింగ్, భారీ ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధమైంది
- హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ శాఖ సమీక్షలో ఇందుకు సంబంధించి సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు

# గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే

బంగాల్‌లో ప్రధాని మోదీ నేతృత్వంలో అసాధారణ విజయం సాధించామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని చెప్పారు. బంగారు బంగాల్ కోసం శ్రమిస్తామని షా హామీ ఇచ్చారు. కమ్యూనిస్టుల హింసా వారసత్వాన్ని టీఎంసీ కొనసాగించిందన్నారు. అయితే, టీఎంసీ హింసా రాజకీయాలకు బంగాల్? ప్రజలు చరమగీతం పాడారని ఆయన తెలిపారు. కోల్‌కతాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. బీజేపీ అధికారంలో రావడానికి ఎంతో మంది కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారన్న అమిత్ షా, వారి బలిదానాల వల్లే ఈ రోజు ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందని గుర్తుచేశారు. హింస, బెదిరింపుల ఘటనలు ఎన్నో జరిగినా, బంగాల్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని కొనియాడారు. అయితే, బంగాల్ ఎన్నికల్లో విజయం చాలా ముఖ్యమైనదని, ఈ భారీ మెజారిటీతో తమ బాధ్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. "ముందుగా నేను బంగాల్ ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేయాలనుకుంటున్నాను. కమ్యూనిస్ట్ యుగం నుంచి ఇక్కడ నెలకొన్న వాతావరణం మమత పాలనలో మరింత భయానకంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో ఓటు వేయడం దాదాపు అసాధ్యంగా మారింది. వందలాది హింసాత్మక, క్రూరమైన ఘటనలు జరిగినప్పటికీ, బంగాల్ ప్రజలు బీజేపీ, మోదీపై నమ్మకం ఉంచి మాకు భారీ



విజయాన్ని అందించారు. అందుకు నేను కృతజ్ఞుడను."

**ఇక చొరబాటు, పశువుల అక్రమ రవాణా అసాధ్యం'**

త్రిపురలో తమ ప్రభుత్వమే ఉందని, అసోం, బంగాల్‌లో కూడా బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత చొరబాటు, పశువుల అక్రమ రవాణా పూర్తిగా అసాధ్యమవుతుందని షా స్పష్టం చేశారు. బంగాల్‌లో బీజేపీ సాధించిన ఘనవిజయం కేవలం పార్టీ విస్తరణకోసం మాత్రమే కాదని, దేశ భద్రతకు సంబంధించిన కీలకమైన తీర్పు అని షా పేర్కొన్నారు. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనలో రాజకీయాలు నేరపూరితంగా మారిపోయాయని ఆరోపించారు. కానీ, బీజేపీ పాలనలో పరిపాలన రాజకీయమయం కాదని, అలాగే రాజకీయాలు నేరమయం కావని స్పష్టం చేశారు.

ఇక, రాష్ట్రంలో జరిగిన ఎన్నికల గురించి కూడా షా ప్రస్తావించారు. టీఎంసీ దాని మిత్రపక్షాలన్నీ ఎన్నికల సంఘం (ఈసీ)పై ప్రశ్నలు లేవనెత్తాయని విమర్శలు గుప్పించారు. అయితే, బంగాల్?లో జరిగిన రెండు దశల అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి హింస జరగలేదని, ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఆయన వెల్లడించారు. అంతేకాదు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ సారే అధిక పోలింగ్? నమోదైందని గుర్తు చేశారు. బూత్ క్యాప్చరింగ్?పై టీఎంసీ ఒక్క ఫిర్యాదు కూడా చేయలేదని చెప్పారు. తొమ్మిది జిల్లాలో అధికార పార్టీకి సరియైన ఓట్లు రాకపోవడం పూర్తిగా ఆ దేవుడి, ప్రజల ఆశీర్వాదమేనని షా పేర్కొన్నారు.

**ప్రతిపాదనలన్నింటిలోనూ సువేందు అధికారి పేరే**

ఇదిలా ఉండగా, శాసనసభాపక్ష నేత ఎన్నిక ప్రక్రియ పూర్తిగా ఏకగ్రీవంగా జరిగిందని అమిత్ షా పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది ప్రతిపాదనలు వచ్చాయని, వాటన్నింటిలోనూ సువేందు అధికారి పేరే ఉందన్నారు. మరొకరి పేరును ప్రతిపాదించేందుకు తగిన సమయం ఇచ్చినా ఎవరూ ముందుకు రాలేదని చెప్పారు. దీంతో సువేందు అధికారిని బంగాల్ ముఖ్యమంత్రిగా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. కాగా, సువేందు అధికారి ఎంపికతో బంగాల్‌లో తొలి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో తృణమూల్ కాంగ్రెస్ 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికినట్లైంది. ఈ విజయాన్ని అమిత్ షా చారిత్రాత్మకంగా అభివర్ణించారు.

# బంగాల్ సీఎంగా సువేందు అధికారి

తృణమూల్ కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి బెంగాల్‌లో తొలి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. తన రాజకీయ గురువు మమతా బెనర్జీపైనే ఘనవిజయం సాధించిన సువేందు అధికారిని బీజేపీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు సువేందును శాసన సభాపక్షనేతగా ఎన్నుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలతో భేటీ అయి సువేందు అధికారిని పేరు ఫైనల్ చేశారు. బీజేపీ కొత్త ప్రభుత్వంలో ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మహిళా నేత అగ్నిమిత్ర పాల్‌కు ఒక ఉప ముఖ్యమంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎంగా ఆమె ఎంపికైతే బంగాల్ తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టిస్తారు. రెండో ఉప ముఖ్యమంత్రి పదవిని ఉత్తర బంగాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. సిలిగురి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అమిత్ షా ఇప్పటికే అగ్నిమిత్ర పాల్, శంకర్ ఘోష్‌లతో విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు. జ్యోతిబసు ప్రభుత్వంలో బుద్ధదేవ్ భట్టాచార్య తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు బెంగాల్‌లో ఉప ముఖ్యమంత్రుల వ్యవస్థ రాబోతోంది.

**బ్రిగేడ్ పరేడ్ మైదానంలో ప్రమాణ స్వీకారం**

శనివారం కోల్‌కతాలోని చారిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ మైదానంలో సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు ప్రమాణస్వీకారానికి యంత్రాంగం అంతా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

**అప్పుడు టీఎంసీ వీడి- ఇప్పుడు అదే పార్టీని ఓడించి**

పశ్చిమ బంగాల్‌లో 15 ఏళ్ల మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కూల్చడంలో సువేందు అధికారి కీలక పాత్ర పోషించారు. మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా ఎదిగిన సువేందు ఆరేళ్ల కిందట అనూహ్యంగా తృణమూల్‌ను వీడారు. ఇప్పుడు తన మాజీ గురువు మమతా బెనర్జీ స్థానంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనున్నారు. బెంగాల్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీని ఓడించిన



సువేందు అధికారి ఈ సారి అంతకంటే ఎక్కువ మెజార్టీతో భవానీపూర్‌లోనూ ఓడించారు. బెంగాల్‌లో బీజేపీకి 207 సీట్లు రావడంలోకీలక పాత్ర పోషించారు.

**రాజకీయం వెన్నెతో పెట్టిన విద్య**

సువేందు అధికారి 1970 డిసెంబర్ 15న బెంగాల్‌లోని తూర్పు మేదినీపూర్ జిల్లా కాంతిలో జన్మించారు. రాజకీయాలు సువేందుకు వెన్నతో పెట్టిన విద్య. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉండడంతో చిన్నప్పటి నుంచీ వాటిని బాగా వంటబట్టించుకున్నారు. సువేందు అధికారి తండ్రి శిశిర్ అధికారి మన్మోహన్‌సింగ్ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. సువేందు సోదరులు కూడా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు.

**కాంగ్రెస్ నుంచి ప్రస్థానం**

సువేందు అధికారి తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ద్వారా ప్రారంభించారు. 1995లో కాంగ్రెస్ తరఫున కాంథీ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1998లో మమతా బెనర్జీ స్థాపించిన టీఎంసీలో చేరారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అంతకుముందు 2004లో తమలుక్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే 2009, 2014 లోక్‌సభ ఎన్నికల్లో అదే తమలుక్ స్థానం నుంచే ఎంపీగా గెలుపొందారు.

**మలుపుతిప్పిన నందిగ్రామ్ ఉద్యమం**

సువేందు అధికారి రాజకీయ జీవితంలో నందిగ్రామ్ ఉద్యమం కీలక పాత్ర పోషించింది. 2007లో నందిగ్రామ్‌లో వేలాది ఎకరాల్లో సెజ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి ఆయన నాయకత్వం వహించారు. రైతుల భూములు కాపాడటానికి మమతా బెనర్జీతో కలిసి పోరాడారు. దీదీ నేతృత్వంలోబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంలో సఫలీకృతమయ్యారు. నందిగ్రామ్‌తోపాటు సింగూర్ ఉద్యమాలు వామపక్ష ప్రభుత్వాన్ని బలహీనపరిచి 2011లో టీఎంసీ అధికారంలోకి రావడానికి సహకరించాయి. మమతా బెనర్జీ ప్రభుత్వంలో రవాణా, నీటిపారుదల, పర్యావరణ శాఖల మంత్రిగా సువేందు బాధ్యతలు నిర్వర్తించారు. మమతా బెనర్జీ ప్రధాన అనుచరుడిగా పార్టీలో రెండో శక్తిమంతమైన నేతగా ఎదిగారు.

**2020లో టీఎంసీని వీడిన సువేందు**

కాలక్రమేణా మమతా బెనర్జీతో సువేందు అధికారికి విభేదాలు ఏర్పడ్డాయి. పార్టీలో అంతర్గత రాజకీయాలు, దీదీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పెత్తనం పెరగడం వంటి కారణాలతో సువేందు అధికారి 2020లో టీఎంసీని వీడారు. అదే ఏడాది అమిత్ షా సమక్షంలోదీజీపీలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో తనపై పోటీకి దిగిన సీఎం మమతా బెనర్జీని ఓడించి సంచలనం సృష్టించారు. ఆ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 77 సీట్లకే పరిమితమైనా.. సువేందు అధికారి విజయం కమలం పార్టీకి బలాన్నిచ్చింది. ఆ తర్వాత ఆయన బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఈ ఏడాది జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నందిగ్రామ్‌తో పాటు మమత బరిలో దిగిన భవానీపూర్ నుంచి కూడా సువేందు పోటీ చేశారు. రెండు చోట్లా గెలుపొందారు. తృణమూల్ బలాలు, బలహీనతలు తెలిసిన సువేందు అధికారి బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయం సాధించారు. తూర్పు మేదినీపూర్, నందిగ్రామ్‌లలో సువేందు కుటుంబానికి బలమైన పట్టు ఉంది. మమతా బెనర్జీ తరహాలోనే ఆయన తన పోరాట పంథా కొనసాగించారు. చొరబాట్లను వ్యతిరేకిస్తూ ఈ విషయంలో టీఎంసీ ప్రభుత్వ వైఖరిని అనేక సందర్భాల్లో ఎండగట్టారు. సీఎం రేసులో ఇంతకుముందు దిలీప్ ఘోష్, సమిక్ భట్టాచార్య, రూపాగంగూలీ సహా కొన్ని పేర్లు వినిపించినా సువేందు అధికారి వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గు చూపింది.

# డీఎంకే సంచలన నిర్ణయం- ఇండియా కూటమికి గుడ్‌బై

తమిళనాడులో కీలక రాజకీయ పరిణామం జరిగింది. ఇండియా కూటమికి డీఎంకే గుడ్‌బై చెప్పింది. లోక్‌సభలో తాము కూర్చునే సీట్లను మార్చాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను డీఎంకే ఎంపీ కనిమొళి కోరారు. డీఎంకే ఎంపీలకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తమ ఎంపీలు లోక్‌సభలో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి వీలవుతుందని తెలిపారు. మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్‌తో డీఎంకే పార్టీ పొత్తు ముగిసిపోయిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో డీఎంకే ఎంపీలు ఇకపై కాంగ్రెస్ ఎంపీల పక్కనే కూర్చోవడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. తన అభ్యర్థనను స్పీకర్ కార్యాలయం తగిన విధంగా పరిశీలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కనిమొళి లేఖ రాశారు. కాగా, విజయ్ టీవీకే పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తెలపింది. దీంతో హస్తం పార్టీ, డీఎంకే సుదీర్ఘ పొత్తు బంధం ముగిసింది.

దశాబ్దాలుగా రాష్ట్రాన్ని రాజకీయంగా శాసిస్తున్న డీఎంకే, ఏఐఏడీఎంకేల గుత్తాధిపత్యానికి తెరదించుతూ, తన తొలి ఎన్నికల్లోనే విజయ్ నేతృత్వంలోని టీవీకే అదరగొట్టింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 10 సీట్ల దూరంలోనే నిలిచింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు బలం సరిపోకపోవడంతో కాంగ్రెస్ మద్దతును విజయ్ కోరారు. వెంటనే కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. టీవీకే పొత్తు విషయంలో నిర్ణ యం



తీసుకునే స్వేచ్ఛను తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్‌కు ఇచ్చింది. దీంతో టీవీకే- కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది.

**దశాబ్దాల బంధానికి కటీఫ్**

ఐదుగురు హస్తం పార్టీ ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతు ప్రకటిస్తూ లేఖలు సమర్పించారు. కాంగ్రెస్ ఇన్నాళ్లు ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న డీఎంకేను కాదని విజయ్‌కు మద్దతు ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపర్చింది. అంతేకాదు ఈ మద్దతు కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే పరిమితం కాదని, భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లో కూడా ఈ పొత్తు కొనసాగుతుందని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

**'డీఎంకేకి కాంగ్రెస్ ద్రోహం చేసింది'**

ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీపై డీఎంకే మండిపడింది. తమకు హస్తం పార్టీ ద్రోహం చేసిందని విరుచుకుపడింది. తమతో బంధానికి గుడ్‌బై చెప్పిన కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. డీఎంకే కూటమి వల్లే కాంగ్రెస్‌కు రాజ్యసభ ఎంపీ, అసెంబ్లీ సీట్లు వచ్చాయని ఎద్దేవా చేసింది. కాంగ్రెస్ తన పాత రాజకీయ స్వభావాన్ని మార్చుకోలేదని ఆక్షేపించింది. తాజాగా కాంగ్రెస్‌తో తమ బంధం ముగిసినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో డీఎంకే ఎంపీ కనిమొళి తెలిపారు. అందుకే హస్తం పార్టీ ఎంపీల పక్క సీట్లలో తమ సభ్యులు కూర్చోరని పేర్కొన్నారు. డీఎంకే ఎంపీలకు ప్రత్యేక సీట్లను కేటాయించాలని కోరారు. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తమకు సంఘీభావం సందేశం పంపినందుకు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్‌కు డీఎంకే ఎంపీ కనిమొళి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు.

**తమిళనాడుకు గవర్నర్ అవసరం లేదు : కనిమొళి**

అలాగే టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఇబ్బందులు పెడుతున్నారని వచ్చిన ఆరోపణలపై అంతకుముందు డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించారు. గవర్నర్ పదవిని తమ పార్టీ దీర్ఘకాలంగా వ్యతిరేకిస్తోందని పునరుద్ఘాటించారు. ప్రస్తుత పరిస్థితి రాజ్యాంగ ప్రక్రియలపై చాలా ప్రశ్నలను లేవనెత్తిందని అన్నారు. తమిళనాడుకు అస్సలు గవర్నర్ అవసరం లేదన్నారు. గవర్నర్ విషయంలో డీఎంకే వైఖరి ఎన్నడూ మారలేదని స్పష్టం చేశారు. ఏఐఏడీఎంకేకు డీఎంకే బయటి నుంచి మద్దతు ఇస్తోందన్న ఊహాగానాలను కూడా ఆమె తోసిపుచ్చారు.

## తమిళనాట ఉత్కంఠకు తెర

తమిళనాడు రాజకీయ అనిశ్చితి తెరపడింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ స్వయంగా టీవీకే పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, వీసీకే పార్టీల మద్దతులో విజయ్ మ్యాజిక్ ఫిగర్ సాధించారు. ఆయా పార్టీల మద్దతు లేఖలను గవర్నర్‌కు అందించారు. దీనితో గవర్నర్ విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటు చేయాలని విజయ్‌ను ఆహ్వానించారు. దీనితో ఏమాత్రం ఆలస్యం చేయకుండా శనివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

## మా దేశాన్ని కాపాడుకునేందుకు సైనిక చర్యకు సిద్ధం..

తమ దేశంపై దాడులకు దిగుతున్న అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. తమ దేశాన్ని కాపాడుకునేందుకు 1000 శాతం సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఒకవైపు శాంతి ప్రక్రియ జరుగుతుండగా, ఇంకోవైపు అమెరికా సైనిక చర్య సరికాదని ఇరాన్ అభిప్రాయపడింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. శాంతి చర్చలు జరుగుతున్న ప్రతిసారీ అమెరికా సైనిక చర్యకు దిగుతోందని విమర్శించారు. "ద్వైపాక్షిక పరిష్కారం అందుబాటులో ఉన్నప్పటికీ అమెరికా మాత్రం ప్రతిసారీ నిర్లక్ష్యంగా సైనిక చర్యకు దిగుతోంది. ఇదేమైనా బెదిరించే వ్యూహమా..? లేదా ఇతరుల ఒత్తిడి వల్ల యుద్ధంలోకి చేరిన అమెరికా అధ్యక్షుడి పరిస్థితికి ఫలితమా..? కారణం ఏదైనా ఇరాన్ మాత్రం ఎవరికీ, ఎలాంటి ఒత్తిడికీ తలవంచదు" అని వెల్లడించారు. మరోవైపు ఇరాన్ సైనిక సామర్థ్యం, మిస్సైల్స్ నిల్వలు భారీ స్థాయిలో తగ్గిపోయాయని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం సీఐఏ ఇచ్చిన నివేదిక తప్పని అబ్బాస్ అన్నారు. ఆ ప్రచారంలో నిజం లేదని తెలిపారు. అమెరికాను ఎదుర్కొనేందుకు తమ దేశం పూర్తి సిద్ధంగా ఉందని తెలిపారు. తమ ప్రజల్ని రక్షించుకునేందుకు ఇరాన్ ఎలాంటి సైనిక చర్యకైనా1000 శాతం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇరాన్‌లోకి క్షిపణి వ్యవస్థ, నిర్మాణాల్ని ధ్వంసం చేశామంటూ అమెరికా చెప్పుకొంటున్న ప్రచారంలో నిజం లేదని వివరించారు.

## శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా సోమనాథ్ ప్రస్థానం

గుజరాత్‌లోని ప్రసిద్ధ సోమనాథ్ ఆలయ ప్రస్థానం శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా, విధ్వంసం నుంచి సృజన దాకా సాగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. పదేపదే దాడులు, విధ్వంసాలు ఎదురైనా సోమనాథ్ ఆలయం పునరుద్ధరణకు, కొనసాగింపునకు ప్రతీకగా నిలుస్తూ భారతీయులకు నాగరికతాపరమైన సందేశాన్ని ఇస్తోందన్నారు. ఈ ఆలయ పరిరక్షణ, పునరుద్ధరణతో సంబంధమున్న సర్దార్ వల్లభాయ్ పటేల్, కేఎం మున్షీ, అహల్యాబాయి హోల్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వంటి చారిత్రక ప్రముఖులను ప్రధాని స్మరించుకున్నారు. శతాబ్దాలుగా ఆలయం కోసం త్యాగాలు చేసిన వారికి నివాళిగా, రాబోయే 1000 రోజుల పాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.

సోమనాథ్ ఆలయాన్ని మే 11న సందర్శించనున్న సందర్భంగా ఆ ఆలయం ప్రాముఖ్యతపై ప్రధాని మోదీ శుక్రవారం ఓ సంపాదకీయాన్ని రాశారు. ఈవిషయాన్ని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొని సోమనాథ్‌ను ఎల్లప్పుడూ పరిరక్షించి, దాని పూర్వ వైభవాన్ని పునరుద్ధరించిన ప్రతి ఒక్కరికీ తన సంపాదకీయంలో నివాళులు అర్పించానని ప్రధాని తెలిపారు. భారతీయ నాగరికత గొప్పతనం విషయంలో సోమనాథ్ ఎల్లప్పుడూ ఎందుకు ముఖ్యమైందో అందులో వివరించినట్లు చెప్పారు. తన సోమనాథ్ పర్యటన వివరాలనూ సంపాదకీయంలో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయాన్ని 1951 మే 11న భారతదేశపు మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తాను సోమనాథ్ సందర్శనకు వెళ్తున్నట్లు మోదీ వెల్లడించారు.

**మహనీయులను స్మరించుకోవాల్సిన సమయమిది**

"సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగి 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది ప్రారంభంలో నిర్వహించిన సోమనాథ్ స్వాభిమాన్ పర్వానికి కూడా నేను హాజరయ్యాను. సామ్రాజ్యాలు ఉదయించి పతనమయ్యాయి. కాలాలు మారాయి. విజయాలు, పెను మార్పులతో చరిత్ర ముందుకు సాగింది. అయినా సోమనాథ్ మన స్మృతులలో నిలిచే ఉంది. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడిన ఎందరో మహనీయులను స్మరించుకోవాల్సిన సమయం ఇది. లకులీశ, సోమ శర్మన్ వంటి వాళ్లు సోమనాథ్ ఆలయాన్ని (ప్రభాస) గొప్ప తత్వశాస్త్ర కేంద్రంగా తీర్చిదిద్దారు. శతాబ్దాల క్రితం వల్లభికి చెందిన చక్రవర్తి మహారాజా ధరసేన -4 అక్కడ రెండో ఆలయాన్ని నిర్మించారు. దండయాత్రల నుంచి భారతీయ నాగరికతా గౌరవాన్ని కాపాడినందుకు భీమదేవ, జయపాల, ఆనందపాల ఎప్పటికీ మనకు గుర్తుండిపోతారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**సోమనాథ్ పునర్నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర**

"భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. ఆయన 1947లో సోమనాథ్‌ను సందర్శించినప్పుడు, ఆ ఆలయ పునర్నిర్మాణాన్ని ఒక పవిత్రమైన కార్యంగా అభివర్ణించారని మోదీ గుర్తుచేశారు. 1940వ దశకంలో భారతదేశమంతటా స్వాతంత్ర్య కాంక్ష వెల్లివిరిసి, సర్దార్ పటేల్ వంటి మహనీయుల నాయకత్వంలో నూతన గణతంత్రానికి పునాదులు పడ్డాయి. ఆ సమయంలోనూ సర్దార్ పటేల్‌ను ఒక విషయం తీవ్రంగా కలవరపెట్టింది. అదే సోమనాథ్ దుస్థితి. 1947 నవంబర్ 13న సర్దార్ పటేల్ చేతుల్లో సముద్రపు నీటితో ఆ ఆలయ శిథిలాల పక్కన నిలబడి ఇలా అన్నారు. "గుజరాతీ నూతన సంవత్సరపు ఈ పవిత్రమైన రోజున సోమనాథ్‌ను పునర్నిర్మించాలని మేం నిర్ణయించుకున్నాం. సౌరాష్ట్ర ప్రజలారా, మీరు మీ వంతు కృషి చేయాలి. ఇది ఒక పవిత్ర కార్యం. ఇందులో అందరూ పాలుపంచుకోవాలి" అని సర్దార్ పటేల్ ఆనాడు పిలుపునిచ్చారు. దురదృష్టవశాత్తు సర్దార్ పటేల్ తాను ఎంతో ఉద్వేగంతో సమర్థించిన ఈ కల నెరవేరడాన్ని చూసేందుకు విధి ఆయనకు అవకాశాన్ని ఇవ్వలేదు. సోమనాథ్ ఆలయాన్ని పునరుద్ధరించి భక్తుల కోసం తలుపులు తెరిచేలోపే ఆయన ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. ఆయన ఆశయాన్ని కేఎం మున్షీ ముందుకు తీసుకెళ్లగా, నవానగర్ జామ్‌సాహెబ్ దానికి మద్దతు ఇచ్చారు" అని ప్రధాని మోదీ వివరించారు.

**త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు**

"సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ అనేది కేవలం ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికే కాకుండా జాతీయ ఐక్యత, సాంస్కృతిక కొనసాగింపులకు స్ఫూర్తి లాంటిది. ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షించడంపై మా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా 'వికాస్ భీ, విరాసత్ భీ' అనే విజన్‌తో పుణ్యక్షేత్రాల సాంప్రదాయ స్వరూపాన్ని కాపాడుతున్నాం. వాటిని ఆధునీకరిస్తున్నాం. ఈ విజన్‌తోనే సోమనాథ్ నుంచి కాశీ వరకు, కామాఖ్య నుంచి కేదార్‌నాథ్ వరకు, అయోధ్య నుంచి ఉజ్జయిని వరకు, త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు ఆధ్యాత్మిక కేంద్రాల సాంప్రదాయ స్వరూపాన్ని కాపాడుకుంటున్నాం. వాటికి అత్యాధునిక సౌకర్యాలను సమకూర్చే అవకాశం మా ప్రభుత్వానికి లభించింది" అని ప్రధాని మోదీ చెప్పారు.

**భారతీయులంతా సోమనాథ్ యాత్ర చేయాలి**

"సోమనాథ్‌ను పరిరక్షించడానికి తమ ప్రాణాలను అర్పించిన వారి త్యాగాలను మరువం. ఆ ఆలయాన్ని పదేపదే పునర్నిర్మించిన వారి త్యాగాలను ఎన్నటికీ మరువం. ఆ మహనీయులకు నివాళిగా, వారి వెయ్యేళ్ల అసాధారణ ధైర్యాలను స్మరించుకుంటూ రాబోయే 1000 రోజుల పాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఈ పూజల కోసం చాలా మంది విరాళాలు ఇవ్వడం చూసి ఆనందంగా అనిపించింది. ఈ ప్రత్యేక సమయంలో నా తోటి భారతీయులంతా సోమనాథ్ యాత్ర చేయాలని నేను కోరుతున్నాను. ఈ యాత్ర ద్వారా మీరు భారతదేశపు అజేయ స్ఫూర్తిని ఆస్వాదిస్తారు. ఎన్ని ప్రయత్నాలు జరిగినా మన సంస్కృతి ఎందుకు అజేయంగా నిలిచిందో అర్థం చేసుకుంటారు. శాశ్వత విజయ దర్శనాన్ని చూసే అవకాశం మీకు లభిస్తుంది. ఈ యాత్ర కచ్చితంగా మీకు మరపురాని అనుభూతిని మిగులుస్తుంది. సోమనాథ్ ఆలయం భారతదేశపు అజేయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# అన్ని విధాలా కొడంగల్ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

కొడంగల్ నియోజకవర్గానికి ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని గుర్తు చేశారు. కొండగల్ సమస్యల పరిష్కారం కోసం అందరినీ యాచించే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు ముఖ్యమంత్రి పదవి దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

**లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం**

విద్య, వైద్యం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పేదలకు ఇస్తున్నామని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, కృష్ణా నదీ జలాలతో కొండగల్ భూములు తడవాలని పేర్కొన్నారు. కృష్ణా జలాలు వచ్చే వరకూ మంత్రి దామోదర, శ్రీహరిని నిద్ర పోనీయొద్దని సూచించారు. కొడంగల్‌లో వచ్చిన మార్పులు ప్రజలు గమనించాలని కోరారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గణులు ఉన్నాయని, లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని గుర్తు చేశారు. నాడు రాష్ట్రం నలుదిక్కులకు వెళ్లి చదువుకునే వాళ్లమని, నేడు రాష్ట్రం నలుదిక్కుల నుంచి కొడంగల్‌కు వచ్చి చదువుకుంటున్నారని కొనియాడారు.

**పేదల సమస్యలు పరిష్కరించేలా కృషి**

2034 వరకూ కొడంగల్‌లో రాజకీయాలు పక్కనపెట్టి పని చేద్దామని నాయకులకు, ప్రజలకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశానికే మోడల్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతున్నామని, కోస్గీ నుంచి శంషాబాద్‌కు 300 ఫీట్ల రోడ్ వేసుకుంటున్నామని తెలిపారు. దేశంలో గొప్ప పరిశ్రమలు కొడంగల్‌లో పెట్టే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో పనులు ఏం కావాలో విచారణ



చేయాలని, మండలానికి ఒక కమిటీ చొప్పున వేసుకోవాలని సూచించారు. కమిటీలు గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని, పేదల సమస్యలు పరిష్కరించేలా అందరూ కృషి చేయాలని వెల్లడించారు. "కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం. విద్య, వైద్యం, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను పేదలకు ఇస్తున్నాం. రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. కృష్ణా నదీ జలాలతో కొండగల్ భూములు తడవాలి. కృష్ణా జలాలు వచ్చే వరకూ మంత్రి దామోదర, శ్రీహరిని నిద్ర పోనీయొద్దు. కొడంగల్‌లో వచ్చిన మార్పులు ప్రజలు గమనించాలి. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గణులు ఉన్నాయి. లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. నాడు రాష్ట్రం నలుదిక్కులకు వెళ్లి చదువుకునేవాళ్లం. నేడు రాష్ట్రం నలుదిక్కుల నుంచి కొడంగల్‌కు వచ్చి చదువుకుంటున్నారు. 2034 వరకూ కొడంగల్‌లో రాజకీయాలు పక్కకుపెట్టి పని చేద్దాం. దేశానికే మోడల్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతున్నాం'

గతంలో ఈ ప్రాంత పిల్లలు ఇతర ప్రాంతాలకు చదువుకోసం వెళ్లేవారని ఇప్పుడు మాత్రం ఇతర ప్రాంతాల నుంచి చదువుకోసం ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. కొడంగల్‌లో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలని రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని సీఎం తెలిపారు. కొడంగల్ బిడ్డ తెలంగాణకు సీఎంగా ఉన్నారని తెలిపారు. వికారాబాద్- కృష్ణా రైల్వే పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. పక్కనే కృష్ణానది ప్రవహిస్తున్నా గతంలో తాగు, సాగునీరుకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారు. కొడంగల్ నారాయణ పేట భూసేకరణ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని త్వరలోనే కృష్ణా జలాలు కొడంగల్‌ని ముద్దాడాలన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. దేశంలో ఉండే గొప్పగొప్ప పరిశ్రమలు రెండేళ్లలో కొడంగల్‌కు వచ్చాయన్నారు. ఈ ప్రాంత నాయకులు రాజకీయాలు పక్కనబెట్టి ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా కోరారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కొడంగల్‌లో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి సీఎం భూమిపూజ చేసిన రేవంత్ రెడ్డి, లగచర్లలో నిర్మించే 430 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దౌల్తాబాద్ వేంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గీలో వేణుగోపాల స్వామి ఆలయం, కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గీ ఆలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భూమిపూజలో మంత్రులు దామోదర రాజనరసింహ, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆగస్టు నాటికి మూసీ పునరుజ్జీవ పనులు మొదలు

-మొదటిపేజీ తరువాయి

శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమావేశమై ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణ, నిర్మాణ పనుల క్యాలెండర్‌పై చర్చించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు డీపీఆర్‌ను మంత్రులకు వివరించిన అధికారులు, ఐదు దశల్లో 55 కిలోమీటర్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

**రిటైనింగ్ వాల్స్**

ప్రాజెక్టులో భాగంగా మూసీలో చెత్త తొలగించి శుభ్రపరచడం, రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేయడం, వరద నియంత్రణ కోసం రిటైనింగ్ వాల్స్, నదికి రెండు వైపులా రోడ్లు, ప్రధాన మురుగు నీటి కాలువలు, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి ఉంటాయన్నారు. సుమారు రూ.7.55 వేల కోట్లతో చేపట్టనున్న మొదటి ఫేజ్ నిధుల సమీకరణపై ఆసియా అభివృద్ధి బ్యాంక్‌తో సాంకేతిక, ఆర్థిక చర్చలు విజయవంతంగా ముగిశాయని అధికారులు వివరించారు. మొదటి ఫేజ్‌లో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ ఉస్మాన్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు 21 కిలోమీటర్ల మేరకు అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారీ దశలో ఉందని అధికారులు తెలిపారు. ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్లలో వెంటనే పనులను ప్రారంభించాలని మంత్రులు అదేశించారు. మొదటి ఫేజ్ పనులను ఆగస్టు నాటికి ప్రారంభించి, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకోవాలని మంత్రులు ఆదేశించారు. దీనికి సంబంధించిన పూర్తి క్యాలెండర్‌ను సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**విస్తృతంగా ప్రచారం చేయాలి**

పర్యావరణ అనుమతులను తీసుకోవాలని అధికారులకు మంత్రులు చెప్పారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూమిని



రక్షణ శాఖ నుంచి తీసుకొనే ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మూసీ పునరుజ్జీవనం వల్ల కలిగే ఉపయోగాలపై నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. బస్టాండ్లు, మెయిన్ రోడ్లపై హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సినిమా థియేటర్ లో కూడ వీడియోలను ప్రదర్శించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పురోగతి స్పష్టంగా కనిపించేలా నిర్దేశిత కాలవ్యవధిలో పనుల నిర్మాణం జరగాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి ఇబ్బంది కలుగకుండ నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. సాంకేతికపరమైన అంశాల్లో ఐఐటి, జేఎన్టీయూ నుంచి తగిన సహకారం తీసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులకు ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

**రబ్బర్ డ్యాంల ఏర్పాటు**

నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. మూసీ పునర్జీవం ప్రాజెక్టులో భాగంగా నదిలో పలు చోట్ల చెక్ డ్యాంల తరహాలో రబ్బర్ డ్యాంలను ఏర్పాటు చేయనున్నారు. నీటి నిల్వను పెంచడంతో పాటు జల క్రీడలు, బోటింగ్ సదుపాయాలతో టూరిజం స్పాట్‌లుగా తీర్చిదిద్దేలా ప్రణాళిక చేసినట్లు అధికారులు వివరించారు. ఒబెర్‌మెయర్ స్పిల్‌వే గేట్ టెక్నాలజీ సంస్థ రూపొందించిన రబ్బర్ డ్యాం నమూనాను ప్రజా భవన్ లో మంత్రులు పరిశీలించారు. నాసిక్, ముంబయి నగరాల్లో ఈ సంస్థ నిర్మించిన రబ్బర్ డ్యాంలను అధ్యయనం చేయాలని అధికారులకు మంత్రులు తెలిపారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదని ఒక సామాజిక బాధ్యత అని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదని వారిని భాగస్వాములను చేయడమేనని పేర్కొంది. మూసీ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి విశ్వసనీయత కల్పించేలా కార్యచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది. జీవన ప్రమాణాలు మెరుగ్గా : ప్రజా ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత తెలిపింది. ప్రజల ఆస్తులు, నిర్మాణాలపై అతి తక్కువ ప్రభావం పడేలా ఆలైన్ మెంట్‌ను మార్చుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించింది. నగర రూపురేఖలు మారడమే కాకుండా పరీవాహక ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని, ప్రజల భాగస్వామ్యంతోనే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు సాకారం అవుతుందని దిశానిర్దేశం చేసింది. అభివృద్ధి, ప్రజా హితం రెండూ సమాంతరంగా సాగాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులకు స్పష్టం చేసింది. సమవేశంలో ఉన్నతాధికారులు జయేశ్ రంజన్, ఈవీ నర్సింహారెడ్డి, కృష్ణ భాస్కర్, అశోక్ రెడ్డి, గౌతమి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని సెట్ చేస్తున్న రేవంత్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ లో ఒక సంప్రదాయం ఉంటుంది. అధికారం లేనంతవరకు అధికారం కోసం కొట్లాడుతూ ఉంటుంది. అధికారం దక్కిన తర్వాత పదవుల కోసం ఆ పార్టీలో కొట్లాటలు జరుగుతూ ఉంటాయి. అందువల్లే ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుంది అంటారు. కేవలం రాష్ట్రాలు మాత్రమే కాదు.. కేంద్రంలో కూడా అదేవిధంగా ఉంటుంది. అందువల్లే కాంగ్రెస్ పార్టీని సామాన్య ఓటరు అంతగా నమ్మనిది. కొంతమంది చరిష్మా ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీకి పెట్టని బలం మాదిరిగా ఉంటారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆ బలం రేవంత్ రెడ్డి రూపంలో కనిపిస్తోంది. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బలమైన గొంతు గా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు కనిపించారు. అందువల్లే ఆయనను తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయంగా చూశారు. 2023 ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏలమని కోరారు. తెలంగాణ ప్రజలు తీసుకున్న ఈ నిర్ణయం భారత రాష్ట్ర సమితి సుప్రీం కెసిఆర్ కు మింగుడు పడలేదు. అయినప్పటికీ ప్రజా తీర్పును శిరసా వహించాల్సి ఉంటుంది కాబట్టి తప్పలేదు. తెలంగాణ రాష్ట్ర పగ్గాలు దక్కిన తర్వాత రేవంత్ రెడ్డికి అంత ఈజీగా ఏదీ లేదు. స్వపక్షంలోనే విపక్షం లాగా పరిస్థితి ఎదురయింది. సొంత పార్టీ నేతలు ఇబ్బంది పెట్టారు. ప్రత్యర్థి పార్టీలకు లీకులు కూడా ఇచ్చారు. ప్రభుత్వ పాలసీలను వివాదాస్పదం చేశారు. దీంతో అనేక రకాల వివాదాలు రేవంత్ రెడ్డిని చుట్టుముట్టాయి. ఎప్పుడైతే రేవంత్ రెడ్డి వరుస ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం మొదలుపెట్టారో.. అప్పుడే పరిస్థితి మారిపోయింది.



అధిష్టానం కూడా రేవంత్ రెడ్డికి సరెండర్ అయిపోయింది.. దీంతో రేవంత్ రెడ్డి పార్టీ మీద పట్టు సాధించారు. తోక జాడిస్తున్న కొంతమంది పార్టీ పెద్దలకు చుక్కలు చూపించడం మొదలుపెట్టారు. దీంతో పార్టీలో రేవంత్ పెత్తనం పెరిగిపోయింది. ఇప్పుడు ప్రభుత్వంలో కూడా రేవంత్ తన దూకుడు తనం చూపిస్తున్నారు. సంక్షేమ పథకాల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. ఇప్పటికే ఇందిరమ్మ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో గృహాలను నిర్మించారు. ఇంకా రెండవ దశ, మూడోదశలో కూడా గృహాలు మంజూరు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. దివ్యాంగులకు.. త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. రైతులకు సంబంధించి పంట పెట్టుబడి సాయం విషయంలో కాస్త ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ.. వాటిని కూడా అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు. సన్న ధాన్యం పండించే రైతులకు బోనస్ ఇస్తున్నారు. ఇవే కాకుండా త్వరలో చౌక దుకాణంలో ప్రజలకు జొన్నలు కూడా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.. సంక్షేమ పథకాల విషయంలో కొత్త ఒరవడి సృష్టిస్తున్న రేవంత్.. పార్టీ పరంగా నామినేటెడ్ పదవుల విషయంలో కూడా అదే జోరు చూపిస్తున్నారు. ఇప్పటికే ఆయా కులాలకు కార్పొరేషన్లను కేటాయించారు. పదవులు కూడా భర్తీ చేశారు. త్వరలో మిగతా పోస్టులను కూడా భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇలా చెప్పుకుంటూ పోతే రేవంత్ రెడ్డి అన్నిటిని సెట్ రైట్ చేసుకుంటూ వస్తున్నారు. దీర్ఘకాల సమస్యగా ఉన్న ఆర్టీసీ కి కొత్త దారిని చూపించారు రేవంత్. అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్టీసీ కార్మికులకు బకాయిలను చెల్లించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాదు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు ఉన్న సమస్యలు మొత్తం అధిగమించాలని అధికారులకు సూచనలు చేశారు. అతి త్వరలో ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం ఖాయమని రేవంత్ సంకేతాలు ఇస్తున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల విషయంలోనూ రేవంత్ ఉదారత చూపిస్తున్నారు. అందువల్లే ఉద్యోగులు ఇటీవల ఆయనను సన్మానించారు. ప్రభుత్వ పరంగా ఉన్న బకాయిలను ప్రతినెల 6వేల కోట్ల చొప్పున చెల్లించేందుకు రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తద్వారా ఉద్యోగుల సమస్యకు ఒక పరిష్కారాన్ని చూపించారు. పిఆర్సి.. ఇతర సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని రేవంత్ పేర్కొన్నారు. పెరిగిపోయిన అప్పులు.. రాబడి విషయంలో ఏదో అవుతున్న సవాళ్లు.. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు.. ఇన్ని రకాల సమస్యలు ఉన్నప్పటికీ రేవంత్ సావధానంగా వెళ్తున్నారు. తన కాళ్లలో పుల్లలు వేస్తున్నప్పటికీ వాటిని ఏరుకుంటూ ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. ఇదే దూకుడు కనక రేవంత్ కొనసాగిస్తే ఖచ్చితంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ని మించిన స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో పేరు తెచ్చుకుంటారని కార్యకర్తలు అంటున్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారు

-మొదటిపేజీ తరువాయి

నిలదీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ఆగమైతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ భూక్య తండాలో శుక్రవారం జరిగిన జగదాంబ మాత సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో మాదిరిగా వీర్నపల్లిలో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. మన ప్రభుత్వం లేకున్నా గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మనకు మళ్లీ మంచిరోజులు తిరిగి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌ది దండుపాళ్యం ముఠా అని విమర్శించారు. మేడారం అభివృద్ధి పనుల్లో వాటాల కోసం మంత్రులు కొట్లాడుకున్నారని గుర్తుచేశారు. ఏ ఊరికి వెళ్లినా మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఒక్క ఓటు తప్పునకు ఐదేళ్ల శిక్ష తప్పదని.. ఓపిక పట్టాలని సూచించారు. ఇవాళ ఏవారం.. రేపు ఏవారం తప్ప బీజేపీ వాళ్లకు ఏమీ తెలియదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ కాదు.. తొండి సంజయ్ అని విమర్శించారు. బండి సంజయ్ ఎక్కడైనా ఒక బడి, ఒక గుడి కట్టించారా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో యాదాద్రిని అద్భుతంగా నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో భూముల విలువ పడిపోయిందని అన్నారు.

## నిప్పుల కొలిమిలా తెలంగాణ..

-మొదటిపేజీ తరువాయి

ఆరెంజ్ అలెర్ట్ జారీ చేస్తూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుంది. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భానుడి భగభగలు మొదలయ్యాయి. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అదనంగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మే నెల ద్వితీయార్థంలో ఉండాల్సిన వేడి ఇప్పుడే కనిపిస్తుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఈ నెల 12వ తేదీ నాటికి ఎండలు పతాక స్థాయికి చేరుతాయని అంచనా. ఉమ్మడి నల్గొండ మరియు ఖమ్మం జిల్లాలు మినహా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ ఇచ్చింది. దీని అర్థం కేవలం ఎండ మాత్రమే కాదు, తీవ్రమైన వడగాల్పులు (ఎమ్ఫ్ ఝుజవం) వీచే ప్రమాదం ఉందని హెచ్చరిక. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావడం ప్రాణసంకటంగా మారే అవకాశం ఉంది.

**వైద్యుల సూచనలు -- తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు:

నీరు ఎక్కువగా తాగాలి: దాహం వేయకపోయినా తరచూ నీళ్లు తాగుతూ ఉండాలి.

ద్రవ పదార్థాలు ముఖ్యంగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండవచ్చు.

వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం శ్రేయస్కరం. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు లేదా టోపీ తప్పనిసరిగా వాడాలి.

ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు ఎండ వేడికి త్వరగా ప్రభావితం అవుతారు కాబట్టి, వారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

రాబోయే మూడు నాలుగు రోజుల పాటు వాతావరణం ఇలాగే నిప్పుల కొలిమిలా మారనుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి కూడా మొదలవ్వడంతో, ఎండల తీవ్రత సామాన్య ప్రజల జీవనగతిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అధికారుల సూచనలు పాటిస్తూ, అప్రమత్తంగా ఉండటమే ప్రస్తుతానికి అత్యుత్తమ మార్గం.

## మైనార్టీ విద్యార్థుల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో మైనార్టీ విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సంప్రదాయ కోర్సులతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. విద్య పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు పెరిగేలా కోర్సులు రూపొందించాలని సీఎం అధికారులకు సూచించారు. యువత స్వయం ఉపాధి దిశగా ఎదగడానికి అవసరమైన శిక్షణ అందించాలని స్పష్టం చేశారు. ప్రతిభ కనబరిచిన మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అమలు చేస్తున్న తరహాలోనే మైనార్టీ విద్యార్థులకు కూడా ప్రత్యేక పథకం తీసుకురావాలని ఆదేశించారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల్లో ఎంపికైన మైనార్టీ అభ్యర్థులకు శాఖలో బాధ్యతలు అప్పగించే అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. శాఖ కార్యక్రమాలపై వారికి ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సూచించారు. ఇమామ్‌లు, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ వేతనాలు ఆలస్యం కాకుండా క్రమం తప్పకుండా విడుదల చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. మైనార్టీ పాఠశాలల్లో ఆధునిక బోధన విధానాలు అమలు చేయాలని చెప్పారు. ఇదిలా ఉండగా డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే రీట్రోఫిట్టింగ్ ప్రణాళికను కూడా సీఎం వెల్లడించారు. దీంతో ఆటో డ్రైవర్ల ఇంధన ఖర్చులు తగ్గి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. అలాగే మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా గుడి, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మాణాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ గంగా జమునా తెహ్‌జీబ్ ప్రతిబింబించేలా ఈ నిర్మాణాలు ఉండాలని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతులు, మతాల విశిష్టతను తెలియజేసే అధ్యయన కేంద్రాలుగా ఈ కట్టడాలను అభివృద్ధి చేయాలని సీఎం ఆకాంక్షించారు.

## మొక్కజొన్న రైతుల కష్టాలు ఇంతింతకాదయా..

### వేధిస్తున్న గన్ని సంచుల కొరత

**మహబూబ్ నగర్ :** రోజుల తరబడి ధాన్యం విక్రయానికి రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆరుగాలం కష్టించి పండించి న మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్క్ఫెడ్ ద్వారా పీఏసీఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభించినప్పటికీ గన్ని సంచుల కొరత, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు సరిపడ గోదాములు లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 2400 రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదు. హమాలీ, రవాణా ఖర్చులు అధికంగా ఉండటంతో పాటు సకాలంలో దిగుమతులు జరగక రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. దీంతో అనేక మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు మొక్కజొన్న విక్రయిస్తున్నారు. మరికొందరు రూ.25 నుంచి రూ.30 వరకు చెల్లించి బయట గన్ని బ్యాగులను కొనుగోలు చేస్తున్నారు , ధాన్యం నింపినచోట అమాలికి బస్తాకు రూ 25లు, దిగుమతి వద్ద కూడా ఒక్కో బస్తాకు అదనంగా రూ.5 వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒక క్వింటాల్కు సుమారు రూ.200 నుంచి రూ.300 వరకు అదనపు భారం పడుతోందని తెలిపారు. మండలానికి ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు అధికారులు సూచించిన గోదాములకు ధాన్యం తరలించాల్సి వస్తోంది. అక్కడ దిగుమతికి నాలుగు నుంచి ఐదు రోజుల సమయం పడుతుండటంతో రవాణా ఖర్చులు మూడింతలు అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. రాత్రింబవళ్లు రోడ్లపైనే గడుపుతున్నప్పటికీ, గోదాముల్లో స్థలం లేదంటూ ఒకచోటు నుంచి మరొకచోటుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడికి వెళ్లాక మళ్లీ వరుసలో నిలబడాల్సి రావడంతో మరింత సమయం వృథా అవుతోంది. ఒక ట్రాక్టర్ ధాన్యం దిగుమతికి సుమారు వారం రోజుల సమయం పడుతోందని రైతులు చెబుతున్నారు. దీంతో అద్దె ట్రాక్టర్లపై ధాన్యం తీసుకువచ్చిన రైతులు కిరాయిలు చెల్లించలేక సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సమీపంలోని గోదాములకే ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని, గన్ని సంచులు సకాలంలో అందించి రైతులపై పడుతున్న అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు.

## సంపాదకీయం

# విజయ్ కంటే.. రాజేంద్ర అర్లేకరే ఫేమస్

దేశవ్యాప్తంగా కొద్దిరోజులుగా తమిళనాడు రాజకీయాలు సృష్టిస్తున్న సంచలనం మామూలుగా లేదు. ఈ ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు ఏ పార్టీకి కూడా వన్ సైడ్ విక్టరీ ఇవ్వలేదు. ప్రభుత్వ వ్యతిరేకతను.. ప్రతిపక్షం పార్టీ మీద ఉన్న ఆగ్రహాన్ని ఏకకాలంలో ప్రదర్శించారు. అభిమానాన్ని కూడా చూపించారు. ఫలితంగా మూడు పార్టీలలో దేనికి కూడా గొప్పగా చెప్పుకునే మెజారిటీ రాలేదు. దీంతో ఈసారి తమిళనాడులో బంపర్ మెజారిటీ ఏ పార్టీ సాధించలేకపోయింది. కనీసం మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా కూడా రాలేకపోయింది. దీంతో పొత్తులు.. సంకీర్ణాల గురించి చర్చ నడుస్తూనే ఉంది. అయితే ఇంతవరకు తమిళనాడులో ఏర్పడిన సందిగ్ధం తీరలేదు. విజయ్ పార్టీకి అత్యధికంగా స్థానాలు వచ్చినప్పటికీ.. ఆయనకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలం లేదు. ఇతర పార్టీల నేతలను కూడగట్టే ప్రయత్నం చేసినప్పటికీ అది సాధ్యం కావడం లేదు. దీంతో తమిళనాడులో రకరకాల రాజకీయాలు సాగుతూ ఉన్నాయి. ఇప్పటికే డీఎంకే తమిళనాడు రాజకీయాల మీద క్లారిటీ ఇచ్చేసింది. తాము ఎవరికి సపోర్ట్ చేయమని.. ప్రజల ఓటింగ్ ద్వారా లభించిన ప్రతిపక్ష స్థానాన్ని కొనసాగిస్తామని డీఎంకే అధినేత స్టాలిన్ ప్రకటించారు. దీంతో తమిళనాడులో రాజకీయాలు మరో మలుపు తీసుకున్నాయి. ఇప్పటికే రిసార్ట్ నుంచి ఎమ్మెల్యే విజయ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బుధవారం గవర్నర్ ను కలిశారు. కాకపోతే గవర్నర్ అడిగిన ప్రశ్నలకు టీవీకే అధినేత వద్ద సమాధానాలు లేకుండా పోయాయి. దీంతో గురువారం జరగాల్సిన ప్రమాణ స్వీకారం రద్దయింది. అంతేకాదు ఇప్పట్లో తమిళనాడులో ప్రభుత్వం ఏర్పడే అవకాశం కనిపించడం లేదు. తమిళనాడు రాజకీయాల్లో ఈ సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో ఒక వ్యక్తి విజయ్ కంటే ఎక్కువ ప్రాచుర్యం పొందారు. మీడియా కూడా ఆయన గురించి విశేషంగా కథనాలను ప్రసారం చేస్తోంది. ఆ వ్యక్తి రాజకీయాలతో సంబంధం ఉన్నవారు కాదు. పార్టీలతోనూ సంబంధం ఉన్నవారు కాదు. ఆయన మరెవరో కాదు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్. ఇటీవల విజయ్ గవర్నర్ కార్యాలయం వద్దకు వెళ్ళినప్పుడు రాజేంద్ర సాదరంగా స్వాగతం పలికారు. మెజారిటీ చూపిస్తేనే టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇస్తామని అన్నారు. దీంతో రాజేంద్ర మీద తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది. కొన్ని పార్టీలు రాజేంద్ర తీరును తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నాయి. ఆయన వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగోలేదని మండిపడుతున్నాయి. కమలహాసన్ నుంచి మొదలు పెడితే విశాల్ వరకు అందరు గవర్నర్ తీర్పట్ల మండిపడుతున్నారు. తమిళనాడు రాజకీయాలలో సస్పెన్స్ వీడటం లేదు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ టీవీకే పార్టీకి.. ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ అనుమతి ఇవ్వకపోవటంపై సర్వత్రా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు రాజకీయ పరిణామాలపై లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తాజా రాజకీయ పరిణామాలు, తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే విజయ్‌ను గవర్నర్ అనుమతించకపోవటం అన్యాయమైన చర్యగా జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. గవర్నర్ తీరు అప్రజాస్వామికమే కాకుండా.. రాజ్యాంగ స్ఫూర్తికి, మౌలిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వానికి శాసనసభ మద్దతు ఉందా, లేదా అనే విషయం తేల్చాల్సింది అసెంబ్లీలో కానీ.. రాజ్‌భవన్‌లో (లోక్ భవన్) కాదని జయప్రకాష్ నారాయణ్ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని.. విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించేలా గవర్నర్‌కు సూచించాలని అన్నారు. బలనిరూపణ ద్వారా శాసనసభలో ప్రభుత్వాన్ని ఓడించేంత వరకూ.. మైనారిటీ ప్రభుత్వమైనా పాలన సాగించవచ్చని జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నో జరిగాయన్న జేపీ.. 1969లో కాంగ్రెస్ చీలిక తర్వాత ఇందిరా గాంధీ ప్రభుత్వం ఏర్పాటు, 1991 నుంచి 1996 వరకూ పీవీ నరసింహారావు పాలనను గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత రాజకీయాలు చేసే హక్కు గవర్నర్లకు లేదని జయప్రకాష్ నారాయణ్ స్పష్టం చేశారు. తమిళనాడులో ప్రస్తుతమున్న రాజకీయ సంస్కృతిని తిరస్కరిస్తూ తమిళ ప్రజలు అసాధారణమైన తీర్పును ఇచ్చారని.. గవర్నర్ ఆ తీర్పును అగౌరవపరచడం రాజకీయాలపై ప్రజల విశ్వాసాన్ని మరింత దెబ్బతీసి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని జయప్రకాష్ నారాయణ్ అభిప్రాయ పడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలు.. వీధి పోరాటాలకు, ప్రభుత్వాల పతనానికి ఎలా దారితీస్తాయో పొరుగు దేశాలలో చూశామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా వివేకం, ముందుచూపుతో వ్యవహరించి, తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అతిపెద్ద పార్టీగా నిలిచినవారిని ఆహ్వానించమని గవర్నర్‌కు సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాజ్యాంగ విలువల పరిరక్షణకు రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని.. గవర్నర్ ఇంకా మొండిగా వ్యవహరిస్తే, అతడిని తక్షణమే తొలగించాలని సూచించారు. రాజేంద్ర 1989లో బిజెపిలో చేరారు. 2002, 2012లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2017లో స్పీకర్ గా దేశంలోనే మొట్టమొదటిసారిగా కాగిత రహిత అసెంబ్లీ ని రూపొందించారు. రాజ్యాంగ సూత్రాలను ఈయన నూటికి నూరుపాళ్ళు అమలు చేస్తారు. 2025 నుంచి కేరళ రాష్ట్రానికి గవర్నర్ గా ఉన్నారు. తమిళనాడు రాష్ట్రానికి ఇన్చార్జి గవర్నర్ గా వ్యవహరిస్తున్నారు.

# ఓటర్ల తొలగింపే జాబితా ప్రక్షాళనా?



సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించే కార్యక్రమం దేశం నలుమూలలా సంచలనంగా మారిన విషయం తెలిసిందే; మరీ ముఖ్యంగా ఇతర దేశాలతో సరిహద్దు ఉన్న రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం చేపట్టడం ఆందోళనలకు దారి తీస్తుంది. పైగా ఈ కార్యక్రమం ఎన్నికలకు కొన్ని నెలల ముందు చేపట్టటం సహజంగానే అనుమానాలకు తావిస్తుంది. అయితే కసరత్తు చెయ్యటం ఇదే మొదటిసారి కాదు. 1951 నుంచి 2004 వరకు ఇలాంటి కార్యక్రమం 8 సార్లు జరిగింది. 2004 తర్వాత మళ్లీ ఇప్పుడు అంటే 21 ఏండ్ల తర్వాత ఈసీ ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే ఇంతకు మునుపు లేని గందరగోళం, దుమారం ఇప్పుడే ఎందుకు? అనేది ప్రశ్న. సర్ పేరుతో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగిస్తున్నారని ఆరోపణ. ప్రజల్లో ఇది భయాందోళన కలిగిస్తుంది. ఓటు అనేది రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కల్పించిన హక్కు. ఒకసారి ఓటర్ గా నమోదయితే జీవితకాలం వుండే హక్కుఅది. ఒక పేరును ఓటరు జాబితా నుంచి తొలగించటం అనేది కేవలం ఓటరు మరణించినప్పుడే చెయ్యాలి. వాస్తవానికి ఓటు అనేది సంక్షేమ పథకం కాదు. కాబట్టి సంక్షేమ పథకాల మాదిరిగా ఇప్పుడు అర్హులు భవిష్యత్తులో అనర్హులవటం, లేక ఇప్పుడు అనర్హులు భవిష్యత్తులో అర్హులవ్వటం జరగదు. సంక్షేమ పథకాలు ఆదాయంతో ముడిపడి ఉంటాయి. ఓటు ఆదాయంతో నిమిత్తం లేనిది. మరి ఏ కారణంతో జాబితాలో వున్న పేరును తొలగిస్తారు? ఒకే నిర్దిష్టమైన కారణం సదరు ఓటరు మరణించినప్పుడు. మరొక కారణం ఒక మనిషి పేరుమీద రెండు ఓట్లు ఉన్నప్పుడు. ఇవి సహేతుకమైన కారణాలు. వీటిమీద ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. కానీ బెంగాల్‌లో, ఈ ప్రక్రియలో పాల్గొన్న ముస్లిం అధికారుల పేర్లు తొలగించారు. దీని మీద ఎన్ని విమర్శలు వచ్చినా ఎన్నికల సంఘం నుంచి సరైన సమాధానం లేదు. ఓటు లేని అర్హులందరినీ ఓటరు జాబితాలో చేర్చవలసిన ఎన్నికల సంఘం ఒక్క బెంగాల్ లో 90 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించింది. చట్టంలో లేని విధంగా, 'లాజికల్ డిస్క్రిపన్సీ' అనే సాకును నెపంగా చూపి 27 లక్షల మంది పేర్లను తొలగించింది.

ఒక వ్యక్తికి ఒకటే ఆధార్ కార్డు, ఒకే పాన్‌కార్డు, ఒకే పాస్‌పోర్ట్ ఉంటుంది. వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడి, ఒక మనిషికి ఒకే ఓటు ఉండేలా చేయటం సాధ్యం కాదా అనేది ప్రశ్న. ప్రభుత్వ పింఛను పొందేవారు తాము జీవించి ఉన్నామని ఏడాదికి ఒకసారి నిరూపించుకోవాలి పింఛను ఇచ్చే సంస్థకి. దానినే లైఫ్ సర్టిఫికెట్ అంటారు. అరవై ఏండ్లు నిండిన ప్రతి ఓటరు ఐదేండ్లకొకసారి, తాము జీవించి ఉన్నామని నిరూపించుకునే ఆన్‌లైన్ వెసులుబాటు కల్పించలేమా? బ్యాంకు ఖాతా, పాన్‌కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసినట్టు, ఓటరు కార్డు కూడా ఆధార్‌తో అనుసంధానం చేయలేమా? ఎన్నికల్లో బయోమెట్రిక్ ఆధారంగా ఓటు వేసే విధానం తీసుకురాలేమా? అనేవి ఇక్కడ అందరిలోనూ తలెత్తే ప్రశ్నలు. ఓటరు జాబితా వెరిఫికేషన్ పేరుతో ఎన్నికల సంఘం ప్రజాస్వామ్య ప్రక్రియను పూర్తిగా నిర్వీర్యం చేసే పాపానికి ఒడిగట్టిందని మాజీ ఎన్నికల అధికారి అశోక్ లావాసా దుయ్యబట్టారు. కేంద్ర హోంమంత్రి కూడా ఓటరు జాబితాను పునీతం చేస్తామంటారు. ఇది హోంమంత్రి బాధ్యతా? ఎన్నికల సంఘం పనితీరు ప్రభుత్వానికి అతీతంగా ఉండాలి. కానీ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఒకే భాష మాట్లాడటం విచిత్రం. రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను ఎన్నికల సంఘం ఎందుకు పరిగణనలోకి తీసుకోవటం లేదు?

ఈ ప్రక్షాళనలో భాగంగా మరణించిన వారి పేర్లను తొలగించటం మీద ఎవరికీ అభ్యంతరం ఉండదు. 21 ఏండ్ల సుదీర్ఘ వ్యవధిలో దేశంలో ఎన్నో కోట్ల మంది చనిపోయి ఉండవచ్చు. కానీ జీవించి ఉన్న లక్షలమంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించారనేది విమర్శ. రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లు ఒక రాష్ట్రంలో లక్షల్లో ఉంటారా? ఇక ఓటు హక్కుకు అర్హులుగా నిరూపించుకోవటానికి పౌరసత్వం అనే విషయం కూడా తెరమీదకు వస్తుంది. కానీ ఎంతమంది భారతీయులు తాము ఈ దేశ పౌరులమని నిరూపించు కోగలరు? పౌరుడు అనేదానికి ఖచ్చితమైన రుజువు పాస్‌పోర్టు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు ఇచ్చిన సమాచారం ప్రకారం 2024 ఫిబ్రవరి రెండు నాటికి జారీ చేసిన పాస్‌పోర్టులు 9 కోట్ల 26 లక్షల 24 వేల ఆరువందల అరవైఆరు. గడచిన రెండేండ్లు కలుపుకొన్నా మొత్తం పాస్‌పోర్టులు 10 కోట్లకు మించి ఉండవు. మరి మిగిలిన వారందరూ ఈ దేశ పౌరులుగా నిరూపించుకోవటానికి నిర్దిష్టమైన ఆధారం ఏముంటుంది? అసలు ఓటును తొలగించటం అనే అంశం మీద సరైన ఏకాభిప్రాయం, అవగాహన ఇంకా రాలేదు దేశంలో. ముందు అవగాహన కలిగించి చేసి ఆ తర్వాత దీన్ని అమలు చేయడం శ్రేయస్కరం. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ వ్యవస్థలు ధర్మబద్ధంగా పనిచెయ్యటమే కాదు, పని చేస్తున్నట్లు కనిపించాలి కూడా. కానీ ప్రస్తుతం ఈ రెండు లక్షణాలు కనుమరుగవుతున్నాయి. భవిష్యత్తులోనైనా ఎస్‌ఐఆర్ కార్యక్రమం సక్రమంగా జరిగేటట్టు ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలి, దాని గౌరవాన్ని కాపాడుకోవాలంటే దాని స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోవాలి. అలా కనిపించాలి కూడా.

# కల్లోల కాలంలో శిఖరాగ్రం!

ప్రపంచం పెనుసంక్షోభంలో చిక్కుకున్న తరుణంలో ఫిలిప్పీన్స్‌లోని సెబూ నగరంలో శుక్రవారం ఆగ్నేయాసియా దేశాల సంస్థ (ఏసియాన్) శిఖరాగ్ర సదస్సు ప్రారంభం కాబోతోంది. దీనికి ముందు గురువారం ఏసియాన్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్న వారంతా ఈ సంక్షోభ స్థితి గురించీ, దాన్ని అధిగమించటానికి గల మార్గాల గురించీ స్థూలంగా చర్చించారు. అమెరికా అనుసరిస్తున్న వైఖరి కారణంగా పశ్చిమాసియాలో ప్రతిష్టంభన ఏర్పడి, ఇంధన సంక్షోభం చుట్టుముడుతోంది. ఈ సంస్థలోని 11 సభ్య దేశాలూ ఇంధన దిగుమతులపై ఆధారపడినవే. ఈ ప్రతిష్టంభన వల్ల ఆహార సరఫరా మార్గాలు సైతం మూసుకుపోయాయి. వీటి జనాభా మొత్తంగా 70 కోట్లు. సంక్షోభం దీర్ఘకాలం కొనసాగితే ఇంధన ధరలు ఆకాశాన్నంటడంతోపాటు ఆహార పదార్థాల, సరుకుల లభ్యత గణనీయంగా పడిపోతుందనీ, ప్రాణావసర ఔషధాలు దొరక్క జనం తీవ్ర ఇబ్బందులకు లోనవుతారనీ ఆసియాన్ దేశాలు భయాందోళనలు చెందుతున్నాయి.




అర్థరహితమైన 'అమెరికా ఫస్ట్' నినాదంతో తన తొలి ఏలుబడిలోనే డోనాల్డ్ ట్రంప్ స్వీయరక్షణ చర్యలు మొదలెట్టారు. రెండోసారి దాన్ని మరింత ముమ్మరం చేయటంతో పాటు స్వపర భేదం లేకుండా అదనపు సుంకాలతో ప్రపంచ దేశాలన్నిటినీ బెంబేలెత్తించారు. దాన్ని తట్టుకోవటం ఎలాగన్న మీమాంసలో అందరూ పడిన తరుణంలో గ్రీన్ ల్యాండ్ సొంతం చేసుకుంటామనీ, కెనడాను విలీనం చేసుకుంటామనీ బెదిరింపులు ప్రారంభించారు. కెనడాలో నిరుడు ఎన్నికల తర్వాత ప్రధానిగా వచ్చిన మార్క్ కెర్నీ 'త్వరలోనే మా 51వ రాష్ట్ర గవర్నర్ అవుతారు' అంటూ ట్వీట్ చేశారు. ఇక వెనెజులా వ్యవహారం అత్యంత దారుణమైనది. ఆ దేశాధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను అపహరించి తీసుకొచ్చి అమెరికాలో తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టి విచారిస్తు న్నారు. ఇక ఇరాన్‌పై 68 రోజుల క్రితం అకారణంగా యుద్ధానికి దిగారు.

ఇరాన్‌కు ఒకే ఒక పేజీలో తాజా ప్రతిపాదనలు పంపామనీ, దానిపై ఆ దేశం తీసుకునే నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలుంటాయనీ అమెరికా చెబుతోంది. ఇది కేవలం ఏసియాన్ శిఖరాగ్ర సదస్సును దృష్టిలో ఉంచుకుని, దాన్ని మభ్యపెట్టేందుకు సాగిస్తున్న కపట నాటకమా లేక చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నమా అనే సందేహాలు చాలామందిలో ఉన్నాయి. ఎందుకంటే ఈ తాజా ప్రతిపాదనలన్నీ ఒబామా హయాంలో 2015 జూలైలో 'ఉమ్మడి సమగ్ర కార్యాచరణ' పేరిట ఇరాన్‌తో కుదిరిన అణు ఒప్పందంలోని అంశాలకు దగ్గరగా ఉన్నాయంటున్నారు. గత ఏలుబడిలో అది పనికిమాలిన ఒప్పందమంటూ బుట్టదాఖలా చేసింది ట్రంపే. సుదీర్ఘ ప్రతిష్టంభన వల్ల ప్రపంచ దేశాలతో పాటు అమెరికా కూడా దివాలా తీస్తుందన్న భయంతో కాళ్లబేరానికొస్తే మంచిదే. ఏసియాన్ దేశాల ఉమ్మడి స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 3,80,000 కోట్ల డాలర్లు. ఇది కాస్తా దిగజారడం మొదలైందంటే... పొదుపు చర్యల అమలు తప్పనిసరైతే ఎక్కడి కక్కడ ప్రజాగ్రహం వెల్లువెత్తి ప్రభుత్వాలు కుప్పకూలే ప్రమాదం ఏర్పడుతుంది. అందుకే చాన్నాళ్లుగా ఫిలిప్పీన్స్ ప్రాంతీయ చమురు పంపకం ప్రతిపాదన చేస్తోంది. అన్ని ఆర్థిక వ్యవస్థలూ ఒకదానితో మరొకటి పెనవేసుకుని ఉంటాయి గనుక ఇలాంటి సహకారం సంక్షోభాన్ని నివారిస్తుందన్నది ఆ ప్రతిపాదన సారాంశం. కానీ పశ్చిమాసియాలో తిరిగి ప్రశాంతత నెలకొనడం తప్ప మరేదీ పరిష్కారం కాదు. మిగిలినవన్నీ తాత్కాలిక ఉపశ మనాలే. దీర్ఘకాలం కొనసాగించటానికి పనికొచ్చేవి కాదు.

అమెరికా చాటున అణిగి మణిగి ఉండే పాత రోజులు అంతరించాయనీ, గట్టిగా నిలబడి స్వరం పెంచితేనే ఏదో మేరకు ఆ దేశం దిగొస్తుందనీ ఏసియాన్ గుర్తించాలి. అదే సమయంలో ఆహారం,ఇంధనం, వాణిజ్యం అంశాల్లో ఇతర ప్రాంతీయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి. వాటి సహకారం పొందాలి. తమ వంతు సాయం అందించాలి. ఏసియాన్‌తో భారత్ వాణిజ్యం సరిగా లేదు. ఆ దేశాలనుంచి వచ్చే దిగుమతులతో పోలిస్తే, అక్కడికి మన ఎగుమతులు చాలా తక్కువున్నాయి. ఈ వాణిజ్యలోటు 2023 నాటికి 4,400 కోట్ల డాలర్లుంది. ఇలాంటి లోటుపాట్లన్నిటినీ సరిచేసుకుంటేనే ఏసియాన్ అన్ని రకాల సంక్షోభాలనూ దృఢంగా ఎదుర్కొనగలుగుతుందని శుక్రవారం జరగబోయే దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు గుర్తించాల్సి ఉంది.

# మెజార్టీ లేనప్పుడు ఏం చేయాలి

**చెన్నై :** తమిళనాడు ఎన్నికల ఫలితాలలో టీవీకే అత్యధిక స్థానాలు సాధించింది. కానీ, గవర్నర్ విజయ్ ని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించలేదు.. మెజారిటీ కి సరిపడా ఎమ్మెల్యేల మొదట తీసుకొని రావాలని గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ సూచించారు. దీనిపై అనేక రకాలుగా విమర్శలు వస్తున్నాయి.. గవర్నర్ తీసుకున్న నిర్ణయం పట్ల కొంతమంది విశ్లేషకులు మరో విధంగా చెబుతున్నారు. గవర్నర్ ముందు జాగ్రత్త తీసుకున్నారని అంటున్నారు. మనదేశంలో గతంలో అనేక రాష్ట్రాలలో గవర్నర్ల సూచన మేరకు కొన్ని ప్రభుత్వాలు హడావిడిగా ఏర్పాటయ్యాయి. విశ్వాస పరీక్ష ఎదుర్కోవడంలో విఫలమయ్యాయి. 1996లో కేంద్రంలో వాజ్ పేయి ప్రభుత్వం 13 రోజులు మాత్రమే ఉంది. అలాంటి ఘటనలు దేశానికి మంచివి కావని భావించి.. ప్రభుత్వాల ఏర్పాట్లు గవర్నర్లు సరైన విధానంలో వ్యవహరించాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసింది. "ఎస్ఆర్ బొమ్మై" కేసులో మనదేశ సర్వోన్నత న్యాయస్థానం అనేక మార్గదర్శకాలు జారీ చేసింది.. అప్పట్లో సర్కారియా, పూంచి కమిషన్లు అనేక సూచనలు చేశారు. నాడు సుప్రీంకోర్టు వాటిని సమర్థించింది కూడా. సుప్రీంకోర్టు సమర్థించిన సర్కారియా, పూంచి కమిషన్లు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వాల ఏర్పాటు విషయంలో గవర్నర్లు ప్రాధాన్యతను పాటించాల్సి ఉంటుంది. ఎక్కువ స్థానాలకు వచ్చిన కూటమికి ముందుగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలవాలి.. ఒకవేళ ముందుగా ఏర్పడిన కూటమికి మెజారిటీ రాకపోతే.. ఎక్కువ సీట్లు గెలిచిన పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాలి. ఒకవేళ అనేక పార్టీలు కూటమిగా ఏర్పడి.. మెజార్టీ ఉందని చూపిస్తే.. వాళ్లను ప్రభుత్వ ఏర్పాటుకు పిలవవచ్చు. ఒకవేళ ప్రభుత్వంలో భాగంగాక పోయినప్పటికీ.. బయటనుంచి మద్దతు పలికే పార్టీలతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటే దానిని పరిశీలించవచ్చు.

ఒకవేళ ఏ పార్టీ కూడా మెజారిటీ అందుకోలేని పక్షంలో.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేనప్పుడు.. గవర్నర్ రాజ్యాంగం 356 ప్రకారం రాష్ట్రపతి పరిపాలనకు సిఫారసు చేసేందుకు అవకాశం ఉంటుంది. సపోర్ట్ చేస్తున్న పార్టీల నుంచి ఎమ్మెల్యేల సంతకాలు చేసిన లేఖలను గవర్నర్ తీసుకోవాలని.. ఆయన స్వయంగా ధ్రువీకరించుకోవాలని పూంచి కమిషన్ స్పష్టంగా చెప్పింది. అయితే సుప్రీంకోర్టు ఈ విషయంలో ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. ఎక్కువ సీట్లు సాధించిన పార్టీని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు.. అప్పటికే అధికారంలో ఉన్న ప్రభుత్వానికి సంబంధించిన మెజారిటీ.. ఈ అంశాల మీద ఎట్టి పరిస్థితుల్లో రాజ్ భవన్ లో నిర్ణయాలు సాధ్యం కావని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది. కేవలం అసెంబ్లీలో మాత్రమే పార్టీలు బల నిరూపణ చేసుకోవాలని సూచించింది. గవర్నర్ ఒక నిర్ణయానికి రావడానికి అంటే ముందు ఎమ్మెల్యే సంతకాలు పరిగణలోకి తీసుకోవద్దని.. అసెంబ్లీలో ఓటింగ్ ను మాత్రమే చూడాలని సూచించింది. కర్ణాటకలో బొమ్మై ప్రభుత్వాన్ని నాటి గవర్నర్ వెంకటసుబ్బయ్య.. మెజారిటీ లేదని రద్దు చేశారు. ఆ కేసు సుప్రీంకోర్టు దాకా వెళ్ళింది. కేసును విచారించిన సుప్రీంకోర్టు పై అంశాలను పేర్కొంది.

# మే 10 సభ విజయవంతానికి ఆహ్వాన పత్రికల పంపిణ

గోదావరిఖనిలో బీజేపీ విస్తృత ప్రచారం

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మే 10న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో విస్తృతంగా ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రజలను ప్రత్యక్షంగా కలిసి సభ ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాలపై సభలో కీలక సందేశాలు ఇవ్వనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. యువత, మహిళలు, కార్మికులు, వ్యాపార వర్గాలు సహా అన్ని వర్గాల ప్రజలు సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మే 10న జరిగే సభ చారిత్రాత్మకంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. గోదావరిఖనిలో సభకు అనుకూల వాతావరణం నెలకొన్నదని, ప్రజల నుంచి మంచి



స్పందన లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడగొండ నరసయ్య, మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య, కోడూరి రమేష్, అందే రాజ్‌కుమార్ చారి, బియ్యాల మహేందర్, వకులభరణం వేణు, ఎల్తూరి రాజయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా ప్రకటించడం పై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు



సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశాదీప్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్త ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్' కార్యక్రమంలో భాగంగా, స్థానిక తాండ్ర జిల్లా పరిషత్ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తూ, తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా గా మార్చినందుకు తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి గ్రామ ప్రజల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కార్పొరేట్ విద్య ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా, ఇంగ్లీష్ మీడియంలో, ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో,సమగ్ర విద్యా విధానం: ప్రీ-ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు విద్యను అందించేలా, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యాలను కల్పిస్తుండటంతో గ్రామీణ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లోని పేద విద్యార్థులకు కూడా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తోందని, దీనివల్ల ప్రైవేట్ స్కూళ్లకు ఫీజులు కట్టే భారం తప్పుతుందని గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తాండ్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ని తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మార్చడానికి సహకరించిన ప్రభుత్వ పెద్దలు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి.తెలంగాణ పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి, సూదిని మనోహర్ రెడ్డి కి, మరియు కాయితి సాయి రెడ్డి గ్రామ వార్డు నెంబర్ తో పాటు గ్రామ ప్రజల ముఖ్య మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మావతి బేకరీలో సబ్సిడీ గ్యాస్ దందా బట్టబయలు

రెవెన్యూ అధికారుల దాడుల్లో సిలిండర్ స్వాధీనం

**అగ్ని ధార న్యూస్ ,(మంథని):**

పెద్దపల్లి జిల్లా మంథనిలోని పద్మావతి బేకరీ లో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ వినియోగిస్తున్నారనే ఫిర్యాదులపై రెవెన్యూ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో బేకరీలో వినియోగిస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సామాన్య ప్రజలకు అందాల్సిన సబ్సిడీ గ్యాస్ గ్యాస్ ఏజెన్సీల ద్వారా బ్లాక్‌లో హోటళ్లు, బేకరీలకు చేరుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో సిలిండర్‌ను రూ.3 వేల వరకు చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో పెరిగిన ఖర్చును వినియోగదారులపై మోపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ గ్యాస్‌ను అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందించాలని, అక్రమంగా విక్రయిస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ కోరారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఊర్కొండ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గువ్వ చంద్రయ్య ఆకస్మికంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ మాజీ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగారెడ్డి, నర్సింహారెడ్డి గ్రామ పెద్దలు సుజీవన్ రెడ్డి, ఓర్సు ఆంజనేయులు, ఆంజనేయులు, బాలరాం, కొమ్ము మల్లయ్య, అనిల్, పరుశరాములు, మల్లయ్య, శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన గుండె భాస్కర్ గౌడ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రందంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూళ్ళ సుధాకర్, లక్ష్మీనారాయణ, మాధవులు, భగవాన్, శ్రీను, లక్ష్మయ్య, శేఖర్, ఆంజనేయులు, రవి, రవితేజ, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇశ్రాయపల్లి గ్రామానికి చెందిన రాచాలపల్లి మైసమ్మ బాలయ్య కుమారుడి వివాహం ఖానపూర్ రోడ్ లోని నాగేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.కిరణ్ కుమార్ ప్రవళిక వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వేల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం . ఏ.అజీజ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ రెడ్డి, శ్రీశైలం, ఎద్దుల వెంకటేష్ ,సాయికిరణ్, ప్రసాద్, వెంకటేష్, దుల్ల మైసయ్య, పుల్జాల బాల్ చెన్నయ్య, మంద రాములు, తది తరులు పాల్గొన్నారు

## కాటారం ఘటనపై ఆగ్రహం
## ఎస్సైపై చర్యల డిమాండ్



**అగ్నిధార న్యూస్ ,(మంథని):**

కాటారం మండలంలో ఓ దళిత యువకుడిపై పోలీసుల దాడి జరిగినట్లు ఆరోపణలు వెలువడటంతో వివాదం చెలరేగింది. ఈ ఘటనను ఖండిస్తూ సంబంధిత ఎస్సైపై తక్షణ చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర దళిత బంధు క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను మాట్లాడుతూ, రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన ఎస్సై శ్రీనివాస్‌ను వెంటనే సస్పెండ్ చేసి, ఆయనపై కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తప్పు చేసిన వ్యక్తిని చట్టపరమైన విధానంలో కోర్టుకు హాజరుపరచాల్సిందిపోయి, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా కొట్టడం ఆందోళనకరమని వారు అన్నారు. కాటారం ప్రాంతానికి చెందిన రామిల్ల రాజు తమ్ముడు అంజిని తీవ్రంగా కొట్టిన ఘటనపై విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఘటనపై అధికార పార్టీ వైఖరిని కూడా వారు విమర్శించారు. ప్రజా పాలన పేరుతో దళితులపై దాడులు జరుగుతున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు చట్టాన్ని పాటిస్తూ వ్యవహరించాలే గానీ, దుర్వినియోగం చేయరాదని సూచించారు.ఈ ఘటనపై అధికారుల స్పందన ఇంకా వెలువడలేదు.

## షాహెద్ ఖాన్‌కు ఆర్థిక సాయం అందించండి




దాతలు ముందుకు రావాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన షాహెద్ ఖాన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక సహాయం కోరుతున్నారు. కుటుంబ పోషణ కోసం సౌదీ అరేబియాలో రోజువారీ కూలీగా పనిచేస్తున్న సమయంలో ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడి వైద్యులు స్టంట్ వేశారు. అనంతరం స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత వైద్య పరీక్షలు చేయించుకోగా ఒక కాలుకు తీవ్ర ఇన్‌ఫెక్షన్ ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. ఇప్పటికే ఒక కాలుకు చికిత్స చేయించుకున్నప్పటికీ మరో కాలుకు కూడా ఇన్‌ఫెక్షన్ వ్యాపించి ప్రస్తుతం ఆపరేషన్ చేయించాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో చికిత్స ఖర్చులను భరించలేక ఇబ్బందులు పడుతున్నారు.

ఈ నేపథ్యంలో దాతలు, ప్రజలు పెద్దమనసుతో ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సాయం అందించి షాహెద్ ఖాన్ కుటుంబానికి అండగా నిలవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చెరుకూరు--ధర్మవరం రహదారి విస్తరణ వెంటనే చేపట్టాలి

డీవైఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ డిమాండ్

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**


చెరుకూరు నుంచి ధర్మవరం వరకు ఉన్న ఆర్అండ్‌బి రహదారి విస్తరణ పనులను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డీవైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు కాల్వల రవీందర్, కార్యదర్శి బలుసు పార్టీ నరేష్ డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి, సింగిల్ రోడ్డుగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అత్యవసర సేవల కోసం వెళ్లే 108 అంబులెన్స్‌లకు సైతం దారి లేకపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ శాఖ అనుమతుల పేరుతో రహదారి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి సీతక్క ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు రూ.2 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఇదే రహదారి మార్గంలో కోట్ల రూపాయల విలువైన ఇసుక రవాణా జరిగి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఆదాయం సమకూరిందని, కాబట్టి ఫారెస్ట్ శాఖకు చెల్లించాల్సిన నిధులను ప్రభుత్వాలే భరించి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి లాజర్, సభ్యులు ముత్తెబోయిన మహేందర్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# మేర సమాజ ఐక్యతకు కాంగ్రెస్ అండ

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన సంఘ వెంకట్రాజ్యం

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**



రాష్ట్రంలో సామాజిక వర్గాల రాజకీయ భాగస్వామ్యానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తోందని మేర సహకార కార్పొరేషన్ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ సంఘ వెంకట్రాజ్యం తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మేర జేఏసీ కన్వీనర్‌గా గూడూరు లవన్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని పీసీసీ అధ్యక్షుడికి వివరించినట్లు తెలిసింది. మేర సమాజ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వివిధ సామాజిక వర్గాలు తమ హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సంఘటితమవుతున్న తరుణంలో మేర జేఏసీ బలోపేతం దిశగా ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లాలో మేర సమాజాన్ని మరింత సంఘటితం చేయడంతో పాటు యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని నాయకులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీతో సమన్వయం కొనసాగిస్తూ సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీర్తి జయంత్, రాయబారపు సంతోష్, నోముల ఈశ్వర్, గూడూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్య దళారులను నమ్మి మోసపోకండి

వరి కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పొందండి సన్నాలకు 500 బోనస్

ఎమ్మెల్యే కసిరెడ్డి గంప వెంకటేష్,గూడూరు భాస్కర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల వద్దకు రైతన్నలు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో ఉన్న సింగల్ విండో కార్యాలయ ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ సంధ్య వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ల తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు మద్దతు ధర రూ. సన్నాళ్లకు రూ. 2389 పైసలు దొడ్డు రకం కింటాలుకు రూ. 2369 ఇవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని రైతులు తేమశాతం వచ్చే విధంగా చూసుకోవాలని తేమశాతం ఉంటేనే గిట్టుబాటు ధరలభ్యమవుతుందని తెలిపారు. వరి ధాన్యం తీసుకువచ్చే రైతుల కోసం అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఎవరు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వరికి గిట్టుబాటు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి రూ. 500 బోనస్ కూడా ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో సీఈఓ పద్మాకర్ రెడ్డి, దేవేందర్, ఇన్చార్జి మహేష్, సర్పంచ్ కరుణాకర్ గౌడ్, ముద్విన్ ఉపసర్పంచ్ నరసింహ, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బేలి వెంకటయ్య, చేగురి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, ముత్యాలు, వెంకటయ్య, సిద్ది గారి సురేష్, గోపాల్, జంగయ్య, రామచంద్రయ్య, నర్సిరెడ్డి, శ్రీను, రమేష్, వెంకటయ్య, సురేందర్, మల్లేష్, వీర కృష్ణయ్య, పొట్టి శ్రీను, యాదయ్య, లక్ష్మయ్య, సురేందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు టీయూసీఐ మద్దతు



కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదన్న నాయకులు

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన సమ్మెకు టీయూసీఐ జిల్లా నాయకత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రావు యూనియన్ అధ్యక్షుడు నేలకంటి రాము ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, కోశాధికారి ఇనుగాల రాజేశ్వర్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను యాజమాన్యం దోపిడీ చేస్తోందని ఆరోపించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆసుపత్రి సౌకర్యం, ఈపీఎఫ్--ఈఎస్ఐ సహాయ కేంద్రం ఏర్పాటు, కార్మికుల పిల్లలకు విద్యలో ప్రాధాన్యం, భద్రతా పరికరాల కల్పన, తాగునీటి సౌకర్యం, బోనస్‌లు, గ్యాస్ భత్యాల పెంపు వంటి డిమాండ్లను అమలు చేయాలని కోరారు. వేధింపుల పేరుతో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న ఆర్ఎఫ్‌సీఎల్ పరిశ్రమలో కార్మిక హక్కులను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని నాయకులు విమర్శించారు. స్థానిక కార్మికులను పక్కనబెట్టి ఇతర రాష్ట్రాల కార్మికులతో పనులు చేయిస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కార్మికులు ఐక్యంగా పోరాడి ఈ ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, బెంద్రం రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, ఎలుకలపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికురాలిపై అసభ్య పాటల ప్రచారాన్ని ఖండించాలి

**దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**కే జ్యోతి**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**



సింగరేణిలో పనిచేస్తున్న మహిళా కార్మికురాలిని లక్ష్యంగా చేసుకుని అసభ్య పదజాలంతో పాటలు రూపొందించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే జ్యోతి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా అనేక మంది మహిళా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, ఇప్పటికే పని ప్రదేశాల్లో వివక్ష, అవమానాలను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో కొందరు మహిళా కార్మికురాలిపై అసభ్యకర పాటలు రూపొందించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏవైనా సమస్యలు ఉంటే చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, కానీ మహిళల మనోభావాలను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో అవమానకర ప్రచారం చేయడం తగదన్నారు. మహిళలను కించపరిచే విధంగా పనిగట్టుకుని ప్రచారం చేయడం వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## బీసీల హక్కులపై ప్రధాని దృష్టి సారించాలి

**మోదీకి బహిరంగ లేఖ రాసిన ఆకుల స్వామి వివేక్ పటేల్**

**అగ్ని ధార న్యూస్ ,(హైదరాబాద్):**



బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ పర్యటనకు రానున్న ప్రధాని నరేంద్ర మోదీ కి ఆయన బహిరంగ లేఖ రాశారు. దేశంలో బీసీలు అధిక జనాభా కలిగిన వర్గమైనప్పటికీ చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లే పార్లమెంట్, అసెంబ్లీల్లో బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చూపిన చొరవనే బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా కేంద్రం ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు పంపిన బిల్లుపై కేంద్రం ఇప్పటికీ స్పందించకపోవడం విచారకరమన్నారు. జనగణనలో కులగణన తప్పనిసరిగా చేపట్టి బీసీల అసలు జనాభా, వెనుకబాటుతనాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ప్రస్తుత కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయని, బీసీల అభివృద్ధి, విద్య, వైద్యం కోసం ప్రత్యేకంగా భారీ నిధులు కేటాయించాలని కోరారు. అలాగే బీసీల కోసం ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీలపై జరుగుతున్న వివక్ష, అవమానాలు, హింసను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, ఉద్యోగాల్లో ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విధానాన్ని పునఃసమీక్షించి, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించేలా రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత న్యాయస్థానాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని, సామాజిక న్యాయం సాధనలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవాలని ఆకుల స్వామి వివేక్ పటేల్ కోరారు.

## డైవర్షన్ రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్:

**కోరుకంటి చందర్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో పూర్తిగా విఫలమై ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నమోదు చేస్తున్న కేసులు రాజకీయ కక్షసాధింపులో భాగమేనని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేస్తోందని మండిపడ్డారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం విమర్శలను తట్టుకోలేక కేసుల రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై కాలయాపన చేసిన ప్రభుత్వం ఇప్పుడు విద్యుత్ అంశంపై సీబీఐ విచారణ పేరుతో మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వకుండా వివిధ అంశాలను తెరపైకి తీసుకువస్తోందన్నారు. రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, ఆ అంశాలపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తే కేటీఆర్‌పై కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ అభివృద్ధి నిధుల విషయంలో మాట్లాడటంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, కేటీఆర్‌లపై అనవసర విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగుతోందని, నిరంకుశ విధానాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆరోపించారు. ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, ప్రభుత్వం వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్ మేకల సమ్మయ్య, నారాయణదాసు మారుతీ, మురళీధర్ రావు, నూతి తిరుపతి, తోకల రమేష్, కవిత, సరోజిని, వకుళ తదితరులు పాల్గొన్నారు.



# నేడు వివిధ శుభకార్యాలలో పాల్గొననున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

నేడు కల్వకుర్తి నియోజకవర్గం లో పలు శుభకార్యాలలో పాల్గొననున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి మండలంలోనివేపూర్ గ్రామంలో ఉదయం 10:30 కి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ప్రతిష్టాపన మహోత్సవాలకు హాజరుకానున్నారు.అనంతరం కడ్తల్ మండలం,కర్కల్ పహాడ్ గ్రామం లోని బానావత్ బిచ్య నాయక్ కూతురి వివాహాశీ మైసి గండి లోని ఎం ఆర్ జి గార్డెన్స్, లో పాల్గొననున్నారు. అనంతరం కడ్తల్ మండలం, నార్లకుంటతండా,కి చెందిన సర్పంచ్ రామచందర్ నాయక్ కుమారుడి వివాహాశీ కట్రావత్ తండా మాడుగుల లో పాల్గొననున్నారు. అనంతరంకడ్తల్ మండలం,ముద్విన్ గ్రామం,ఈర్లపల్లి జంగయ్య కుమారుడి వివాహ వేడుక ఆమనగల్ లోని భవాని గార్డెన్ లో పాల్గొంటారు అనంతరం ఆమనగల్ పట్టణనికి చెందిన దార్ల చంద్రయ్య చారి కుమారుడి వివాహ వేడుక మేడి గడ్డ ఎస్ ఎస్ ఎస్ గార్డెన్స్ లో అనంతరం వెల్దండ మండలం, శంకర్ కొండ తండా ఇస్లావత్ అంజ్య నాయక్ కుమారుడి వివాహ వేడుక శంకర్ కొండ తండా,లో పాల్గొననున్నారు అనంతరం కల్వకుర్తి



మున్సిపాలిటీ, రామ్ నగర్ తండా,మూడవత్ రాములు నాయక్ కుమారుడి వివాహ వేడుక కొట్ర తోడేటి అశోక్ రెడ్డి గార్డెన్స్ , అనంతరం వెల్దండ మండలం, కుప్పగండ్ల గ్రామానికి చెందిన జల్లెల్ల పాండు యాదవ్ కుమార్తె వివాహ వేడుక తర్నికల్ లోని లక్కీ గార్డెన్స్ లో జరగనున్నది,అనంతరం ఊర్కొండ మండలం,నర్సంపల్లి గ్రామానికి చెందిన పోయిళ్ళ ముత్యాలు కుమారుడి వివాహ వేడుక మార్చాల లోని పి వి గార్డెన్స్ లో పాల్గొననున్నారు. అనంతరం కడ్తల్ మండలం లోని ముద్విన్ గ్రామానికి చెందిన కీ.శే.యెన్నం సుద్దుల్ రెడ్డి కుమార్తె వివాహాశీ చింతపల్లిలోని ఎస్వీఆర్ గార్డెన్స్,వి టి ఆర్ నగర్ మాల్,లో పాల్గొననున్నారు. అనంతరం మాడుగుల అంబల్ల రాములు గౌడ్ కుమారుడి వివాహ వేడుక సాగర్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ సత్యనారాయణ గార్డెన్స్,తుమ్మలోని గూడెం లో పాల్గొననున్నారు.కావున,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులందరు పాల్గొనాలి అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు..

# క్లిష్టమైన శస్త్ర చికిత్స విజయవంతం

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి

జమ్మికుంట పట్టణానికి చెందిన ఒక 18 సంవత్సరాల ఒక యువతికి తన 4 సంవత్సరాల వయస్సు లో ఎడమ మోకాలి పైన చిన్నగా ఎముక పెరగడం జరిగింది. దీనికి ఆ వయసులో శస్త్ర చికిత్స సాధ్యంకాదు కావున ఆ యువతికి 18 సంవత్సరాల వయస్సులో శస్త్ర చికిత్స నిర్వహించాలి అని అప్పటి వైద్యులు చెప్పడం జరిగింది. తదుపరి ఆ అమ్మాయి కి 18 సంవత్సరాలు వచ్చాక ప్రైవేట్ హాస్పిటల్ లో చూపిస్తే ఆ శస్త్ర చికిత్స కు చాలా ఖర్చుతో కూడుకున్నది అని చెప్పడం జరిగింది. వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు అవుతున్నాయి అని తెలిసి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ని కలవడం జరిగింది. వెంటనే స్పందించి ఎముకల వైద్య నిపుణులు అయిన డా. కుమార్ గౌడ్ తో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, ఈ రోజు ఆ యువతి కి చాలా క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి బోన్ ట్యూమార్ ను తొలగించడం జరిగింది. ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్న వైద్యులు సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. కుమార్ గౌడ్ మరియు డా. వినయ్, వీరి తో పాటు మత్తు వైద్యురాలు డా. స్వాతి . సదరు శస్త్ర చికిత్స చేసిన వైద్యులు ఓ టి సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించు కోవాలని, ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు ,వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా



గాని ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి



సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు జవాబుదారీగా ఉండాలి

**మేడ్చల్ జిల్లా** : కేంద్ర ప్రభుత్వం నుంచి అమలయ్యే పథకాలు పై మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో దిశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశానికి మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఓఓఅ) కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తోపాటు మేడ్చల్ జిల్లలోని మేడ్చల్ శాసనసభ్యులు చామకూ ర మల్లారెడ్డి, మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించేలా కృషి చేయాలని, ప్రజా సమస్యలపై అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. కేంద్రం నుండి మంజూరైన అభివృద్ధి నిధులు సకాలంలో పనులకు ఉపయోగించాలని, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని దిశ వేదికగా అధికారులను ఆదేశించారు. అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను స్థానికతను గుర్తించి అర్హులైన పేదలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి కూడా కేటాయించారని, ప్రస్తుత ప్రభుత్వం స్థానికులకు పది నుంచి పదిహేను శాతం కేటాయిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం స్థానికంగా ఉండే పేదలకు ఇళ్లను కేటాయించాలని సూచించారు. పేద ప్రజల కోసం



ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తే.. తెలంగాణలో సక్రమంగా అమలు కావడం లేదని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, విద్యుత్ వంటి వివిధ విభాగాలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని దిశ వేదికగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొనసాగుతున్న అంబలి కేంద్రం

**ఎండల్లో చల్లని అంబలితో దాహార్తులకు ఉపశమనం**

**ఉప్పల్ వెంకటేష్ సేవా కార్యక్రమానికి ప్రజల ప్రశంసలు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉప్పల్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అంబలి కేంద్రం ప్రజల మన్ననలు పొందుతోంది. మానవత్వానికి నిదర్శనంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం ప్రతిరోజూ వందలాది మందికి చల్లని ఉపశమనం అందిస్తోంది. ప్రతిరోజూ సుమారు 500 మందికి పైగా ప్రయాణికులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలు ఈ కేంద్రానికి చేరుకుని చల్లని అంబలి తాగుతూ సేదతీరుతున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ అంబలి కేంద్రం ప్రజలకు ఓ చల్లని ఆశ్రయంగా మారింది. బస్టాండ్ పక్కనే ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రయాణికులకు విశ్రాంతి కేంద్రమై నిలుస్తుండగా, దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అంబలి తాగి దాహం తీర్చుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సేవాభావంతో నిరంతరం అంబలి పంపిణీ చేస్తున్న ఉప్పల్ వెంకటేష్‌ను స్థానికులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ ప్రజల దాహాన్ని తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు. ఉప్పల్ వెంకటేష్ చేస్తున్న ఈ మానవతా కార్యక్రమం సమాజానికి ఆదర్శం. ఇలాంటి సేవలు మరెందరికో ప్రేరణగా నిలుస్తాయి అని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా కొనసాగుతున్న ఈ ఉచిత అంబలి కేంద్రం కల్వకుర్తి పట్టణంలో ప్రత్యేక గుర్తింపు పొందుతూ ప్రజల ఆశీర్వాదాలతో నిరంతరం కొనసాగుతోంది ప్రజలు ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## వేసవి శిక్షణ కేంద్రం ద్వారా విద్యార్థులకు శారీరక దృఢత్వం

**ఈనెల 11 నుండి 25 వరకు క్యాంపులు ప్రారంభం**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం లోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 వేసవిలో విద్యార్థుల కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ బడులలో మే 11 నుండి మే 25 వరకు సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నారు అని ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ అన్నారు.ఈ క్యాంపులు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు నైపుణ్యాల పెంపకంపై దృష్టి సారిస్తాయి. విద్యార్థులు పాఠ్యాంశాలకు దూరంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో కొత్త విషయాలు నేర్చుకోవడానికి, శారీరక దృఢత్వం పెంపొందించుకోవడానికి ఇవి గొప్ప అవకాశం. ముఖ్యమైన వేసవి శిబిరాలు 2026ప్రభుత్వ పాఠశాలల సమ్మర్ క్యాంపులు

మే 11 – మే 25, 2026. ప్రత్యేకత: ఈత, క్రీడలు (క్రికెట్, వాలీబాల్), యోగా, డ్యాన్స్, మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు.పర్యవేక్షణ ఎంఈవోలు మరియు సెక్టోరల్ ఆఫీసర్లు ప్రతిరోజూపర్యవేక్షిస్తారు. ఇతర ప్రైవేట్ నిపుణుల క్యాంపులు రోబోటిక్స్ క్యాంప్ విద్యార్థులు సొంతంగా రోబోట్‌లను తయారు చేయడం నేర్చుకుంటారు. సాహస యాత్రలు కేదార్‌కంఠ వంటి ప్రదేశాలలో 10–14 సంవత్సరాల పిల్లలకు ట్రెక్కింగ్, అవుట్‌డోర్ స్కిల్స్ క్యాంపులు.కొయ్నా ఎక్స్‌ప్లోరర్స్, తాడోబా వైల్డ్‌లైఫ్ క్యాంపు, మరియు వాసోటా జంగిల్ క్యాంపులు. సమ్మర్ క్యాంపు వల్ల కలిగే ప్రయోజనాలు నైపుణ్యాభివృద్ధి: కొత్త ఆటలు, కళలు మరియు టెక్నాలజీ నైపుణ్యాలు.శారీరక, మానసిక దృఢత్వం: క్రీడల ద్వారా చురుకుగా మారడం. సామాజిక నైపుణ్యాలు: బృందంగా పనిచేయడం, కొత్త స్నేహితులను చేసుకోవడం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం. ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి



**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:

గండీడ్ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదం చేస్తుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండలంలోని అంచన్ పల్లి గ్రామం లో గణపతి, వీరభద్ర స్వామి , శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి, బొడ్రాయి,నంది,శివలింగం,నవగ్రహాలు,నాగదేవత, ఎల్లమ్మ, పోచమ్మ. కోట మైసమ్మ. కట్ట మైసమ్మ విగ్రహాల ప్రతిస్థాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గుడి నిర్మాణంకి 50.000 వేల రూపాయలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట నాయక్, దిడ్డికాడి గోపాల్,దోమ రాంచెంద్ర రెడ్డి, పట్లోళ్ల మహేష్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ శీలం పెంటయ్య, కేశవులు,కోసిగి వెంకటేష్,పండు,పగడాల వెంకట్,కుందేటి లాలు,శీలం ఆంజనేయులు,కోస్గి వెంకన్న పాల్గొన్నారు

## మోదీ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయి

**హైదరాబాద్** : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు వ్యాఖ్యానించారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం.. ఈరోజు నుంచి రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు.ఈ సభ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశామని రామచందర్‌రావు పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం

**కరీంనగర్** : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కరీంనగర్ 12 డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు మాట్లాడుతున్నట్టు ఉందన్నారు. శుక్రవారం కరీంనగర్ లో విలేకరుల సమావేశంలో చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ.




# చరిత్రను ప్రశ్నిస్తున్న సంజయ్ దత్.. 'ఆఖ్రీ సవాల్' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటించిన 'ఆఖ్రీ సవాల్' మూవీ ట్రైలర్ తాజాగా విడుదలైంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, భారతదేశ చరిత్రలోని వివాదాస్పదా అంశాలపై రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరోపణలు, బాబ్రీ మసీదు కూల్చివేత, మరియు దేశంలో విధించిన ఎమర్జెన్సీ వంటి కీలక చారిత్రక ఘట్టాలను ఈ సినిమాలో ప్రశ్నించినట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాల్ నద్కర్ణిగా సంజయ్ దత్ చాలా గంభీరమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో అమిత్ సాధ్, సమీరా రెడ్డి, నీతూ చంద్ర మరియు త్రిధా చౌదరి కీలక పాత్రల్లో నటించారు. చాలా కాలం తర్వాత సమీరా రెడ్డి ఈ సినిమాతో వెండితెరకు రీ-ఎంట్రీ ఇస్తుండటం విశేషం. అంతేకాకుండా, ఈ సినిమా వినికిడి లోపం ఉన్న వారి కోసం 'ఇండియన్ సైన్ లాంగ్వేజ్' సపోర్ట్‌తో విడుదల కాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఈ చిత్రం మే 15న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

# తమన్ షేర్ చేసిన తారక్ లుక్ వైరల్.. 'డ్రాగన్' కోసమేనా ఈ మాస్ అవతార్?



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానుల్లో ప్రస్తుతం ఒక ఫోటో భారీ చర్చకు దారితీసింది. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ తాజాగా తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్న తారక్ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. బ్లాక్ అండ్ వైట్‌లో కనిపించిన ఈ స్టైలిష్ చిత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో తారక్ మరింత సన్నగా, స్టైలిష్‌గా కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. తడి జుట్టు , ప్రత్యేకమైన గడ్డం , నోట్లో టూత్‌పిక్‌తో కనిపించిన తారక్ అవతార్ అభిమానుల్లో భారీ క్రేజ్ తీసుకొచ్చింది. ఇది మాస్ లుక్‌కు కొత్త నిర్వచనం, తారక్ స్టైల్ మరో స్థాయిలో ఉంది అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్'లోని లుక్ ఇదేనంటూ ఫ్యాన్స్ మధ్య చర్చ మొదలైంది. అయితే ఈ ఫోటో నిజంగా ఆ సినిమా లుక్‌కే సంబంధించినదా? లేదా అనేది ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయినప్పటికీ అభిమానులు మాత్రం ఇదే తారక్ కొత్త అవతార్ అంటూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ఈ ఫోటోను పంచుకున్న తమన్‌కు అభిమానులు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నారు. దీంతో మరోసారి తారక్-తమన్ బాండింగ్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌కు ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో బాద్ షా, రామయ్య వస్తావయ్యా, రభస, టెంపర్, అరవింద సమేత వంటి చిత్రాలకు తమన్ సంగీతం అందించారు. ముఖ్యంగా తారక్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా సంగీతాన్ని అందించడంలో తమన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ చిత్రాల పాటలు, నేపథ్య సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ కూడా పలు సందర్భాల్లో తారక్‌పై తన అభిమానాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. తారక్‌ను "అన్న" అని సంబోధిస్తూ ఆయనపై ఉన్న గౌరవాన్ని వెల్లడించారు. నటుడిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా తారక్ ఎంతో గొప్ప మనసున్న వ్యక్తి అని పలుమార్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా అరవింద సమేత సినిమా సమయంలో జరిగిన సంఘటనను తమన్ తరచూ గుర్తుచేసుకుంటుంటారు. తండ్రి నందమూరి హరికృష్ణ మరణించిన తర్వాత కూడా షూటింగ్‌కు హాజరై తన వృత్తి పట్ల చూపిన నిబద్ధత తనను ఎంతో కదిలించిందని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.



# నా ఎక్స్ బాయ్ ఫ్రెండ్స్ అందరిని చచ్చేంతవరకు లవ్ చేస్తూనే ఉంటా


యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. యాంకర్ విష్ణుప్రియ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ పెట్టి ఎక్స్ క్లూజివ్ కంటెంట్ అందిస్తా అంటూ తెగ హడావిడి చేసింది. దాంతో వార్తల్లో నిలిచింది. కాగా గతంలో విష్ణుప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత, వృత్తి జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను అభిమానులతో పంచుకుంది. తన జీవితంలో సీక్రెట్స్‌కు ప్రాధాన్యత ఇస్తానని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఆధ్యాత్మిక విషయాలపై దృష్టి సారిస్తానని తెలిపింది. మాజీ ప్రియులతో సంబంధాలపై విష్ణుప్రియ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బ్రేకప్ అయిన తర్వాత కూడా తన మాజీ బాయ్ ఫ్రెండ్స్ తో కాంటాక్ట్ లోనే ఉన్నానని, వారిని చనిపోయే వరకు ప్రేమిస్తూనే ఉంటానని తెలిపారు. ఒకరితో బంధం తెగిపోయినంత మాత్రాన ద్వేషించాల్సిన అవసరం లేదని విష్ణుప్రియ తెలిపింది. బిగ్ బాస్ షో గురించి అడిగినప్పుడు, తెలుగు బిగ్ బాస్‌కు వెళ్లడానికి తాను సిద్ధంగా లేనని, అయితే హిందీ బిగ్ బాస్ అయితే కోట్లు సంపాదించవచ్చు కాబట్టి వెళ్లవచ్చని సరదాగా తెలిపింది. కానీ ఆమె ఆతర్వాత బిగ్ బాస్ షోలో పాల్గొంది. మొదట్లో బిగ్ బాస్ ఇష్టం లేకపోయినప్పటికీ, ఇప్పుడు అది మానసికంగా సవాలు చేసే షో అని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తన మొట్టమొదటి ముద్దు 17 ఏళ్ల వయసులో కెమెరా ముందు జరిగిందని విష్ణుప్రియ తెలిపింది. సహనటులతో పనిచేస్తున్నప్పుడు ఎప్పుడూ అలాంటి భావనలు కలగలేదని తెలిపింది. క్రీడలతో తనకున్న బలమైన అనుబంధాన్ని విష్ణుప్రియ పంచుకున్నారు. చిన్నప్పటి నుంచి తాను క్రీడాకారిణిని అని, జాతీయ స్థాయి డిస్క్ త్రో క్రీడలకు ఎంపికైనా తల్లి అనుమతించలేదని తెలిపారు. జిల్లా స్థాయి, సౌత్ జోనల్ స్థాయిలో గోల్డ్ మెడలిస్ట్ అనితెలిపింది. క్రీడలు నేర్చుకోవడం వల్ల మెదడుకు కొత్త న్యూరాన్లు ఉత్పత్తి అవుతాయని, అది మెదడును యవ్వనంగా ఉంచుతుందని సైన్స్ పరంగా తెలిపింది. తన కెరీర్‌లో తాను చేసిన పనిపట్ల ఎప్పుడూ సంతృప్తి చెందలేదని, తన విజయం కేవలం అదృష్టం వల్లే అని భావిస్తానని విష్ణుప్రియ తెలిపింది. దర్శకుడు సుకుమార్ నుంచి పుష్ప పాట తర్వాత పొందిన ప్రశంసలు తనకెంతో ప్రత్యేకమని, ఆయన తన పనిని గమనిస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయానని అన్నారు. అఖిల్ అక్కినేని అంటే తనకు పిచ్చి అని, ఆయనతో కలిసి కనీసం ఒక స్పెషల్ సాంగ్ అయినా చేయాలని తన కోరికను వ్యక్తం చేశారు. శ్రీముఖి గురించి మాట్లాడుతూ, ఆమె పట్ల తనకెప్పుడూ ప్రేమనే ఉంటుందని, ఆమె అబ్బాయి అయి ఉంటే పెళ్లి చేసుకునేదాన్ని అని అన్నారు. పరిశ్రమలో పోటీని తాను నమ్మనని, ప్రతి వ్యక్తి ఒక ప్రత్యేకమైన పుష్పం లాంటివాడని, ఎవరితోనూ ఎవరినీ పోల్చలేమని చెప్పింది. నెగటివ్ కామెంట్స్ తనను బాధించవని, కానీ మార్ఫింగ్ వీడియోలు మాత్రం చాలా ఆందోళన కలిగించాయని విష్ణుప్రియ తెలిపింది.

# నా ఫేవరెట్ హీరో ఆయనే.. అందులో దాపరికాలు లేవ్..




నటుడు అజయ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన సినీ ప్రస్థానం, అభిమాన నటులు, ప్రస్తుత పరిశ్రమ వాతావరణం, అలాగే తన భవిష్యత్ లక్ష్యాల గురించి వివరంగా మాట్లాడారు. ఈ సంభాషణలో అజయ్ తన వ్యక్తిగత, వృత్తిపరమైన దృక్కోణాలను వెల్లడించారు. తెలుగు సినీ పరిశ్రమలోకి కొత్త తరం దర్శకులు అడుగుపెట్టడంపై అజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివేక్ ఆత్రేయ, రితేష్ రానా, ఎస్. జైన్, స్వాని, సాయి మార్తాండ్, జగదీష్ వంటి సుమారు ఏడెనిమిది మంది కొత్త డైరెక్టర్లు ఉన్నారని, వారే పరిశ్రమ భవిష్యత్ అని పేర్కొన్నారు. ఈ యువ దర్శకులు తన చిన్నతనంలో తాను నటించిన సినిమాలు చూసి పెరిగినవారని, వారు ఇప్పుడు దర్శకులుగా మారడాన్ని చూస్తుంటే, తాను పరిశ్రమలో ఒక సీనియర్‌గా అనిపిస్తుందని సరదాగా పంచుకున్నారు. అజయ్ తన అభిమాన హీరో గురించి మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ తన అత్యంత ఇష్టమైన నటుడు అని వెల్లడించారు. చిన్నతనంలో కృష్ణ , ఆ తరువాత చిరంజీవి తన అభిమాన నటులుగా ఉన్నప్పటికీ, తాను పరిశ్రమలోకి వచ్చాక బాలకృష్ణ గారు తన అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు.

# హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన తెలుగు చిత్రం '23'




ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు రాజ్ రాచకొండ తెరకెక్కించిన సామాజిక చిత్రం 23 మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక 'హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026'కు ఈ చిత్రం అధికారికంగా ఎంపికైంది. గతంలో 'మల్లేశం', '8 చావీ మెట్రో' వంటి సామజిక చిత్రాలను రూపొందించిన రాజ్ రాచకొండ, ఈసారి వాస్తవ సంఘటనల ఆధారంగా ఒక బలమైన కథతో ప్రేక్షకులను పలకరించనున్నారు. ముఖ్యంగా 1991 చుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం మరియు 1997 జూబ్లీహిల్స్ బాంబు పేలుళ్లు వంటి యదార్థ సంఘటనల సమాహారంగా ఈ సినిమా రూపొందింది. సామాజిక అశాంతి, కుల వివక్ష మరియు న్యాయ వ్యవస్థలోని లోపాలను చర్చిస్తూనే, ఒక సున్నితమైన ప్రేమకథను ఇందులో చూపించారు. ఇప్పటికే ఈ చిత్రం ప్రతిష్టాత్మక 'గద్దర్ స్పెషల్ జ్యూరీ అవార్డు'ను కైవసం చేసుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో తేజ, తన్మయి, పావొన్ రమేష్ మరియు ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా స్క్రీనింగ్ మే 22, 2026న సాయంత్రం 4:00 గంటలకు న్యూఢిల్లీలోని స్టెయిన్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం అయినప్పటికీ, ఆసక్తి గల వారు ఇండియా హ్యాబిటాట్ సెంటర్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని చిత్రబృందం తెలిపింది.



# బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' సునామీ.. 50 రోజుల్లో సృష్టించిన రికార్డులు ఇవే!

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్ 2: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకుని భారతీయ సినిమా చరిత్రలో కళ్లు చెదిరే రికార్డులను నెలకొల్పింది. మార్చి 19న విడుదలైన ఈ స్పై థ్రిల్లర్, ఏడు వారాలు గడిచినా ఇంకా థియేటర్లలో బలంగా కొనసాగుతోంది. అయితే ఈ సినిమా ఇప్పటివరకు రూ.1791 కోట్ల వసూళ్లను సాధించడంతో పాటు పలు రికార్డులను నమోదు చేసింది. అయితే ఆ రికార్డులు ఏంటి అనేది చూసుకుంటే. బాహుబలి 2 రికార్డ్ బ్రేక్: ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాల జాబితాలో 'బాహుబలి 2స (రూ.1,788 కోట్లు) రికార్డును అధిగమించి, 'దంగల్' తర్వాత రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. రూ. 1000 కోట్ల క్లబ్: భారతదేశంలో రూ.1,000 కోట్ల నెట్ కలెక్షన్ సాధించిన తొలి హిందీ సినిమాగా ధురంధర్ 2 చరిత్ర సృష్టించింది. అలాగే కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్లు, మొదటి వారంలోనే రూ.1,000 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్‌ను అందుకున్న ఏకైక హిందీ చిత్రంగా రికార్డును నెలకొల్పింది. ఆదిత్య ధర్ అద్భుతమైన టేకింగ్, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ యాక్షన్, మరియు సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి స్టార్ కాస్ట్ ఈ సినిమా విజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com